Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 324 | హైదరాబాద్ | శనివారం 10 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR

కేసీఆర్‌కు నోటీసులు?

ఎర్రవెల్లిలో 45 ఎకరాలు మిస్సింగ్.. లెక్కతేల్చే పనిలో ప్రభుత్వం

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎర్రవెల్లి భూముల విషయంలో ప్రభుత్వ యంత్రాగం నోటీసులు ఇవ్వనుందని తెలుస్తోంది. సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రం పరిసరాల్లో సుమారు 35 ఎకరాల అసైన్డ్ భూమి మాయమైనట్లు అధికారులు చెబుతున్నారు.

- అవకతవకలు జరిగాయా?
- బద్నాం చేయడానికే అంటున్న బీఆర్ఎస్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ప్రభుత్వ రికార్డుల ప్రకారం సర్వే నంబరు 325 పరిధిలో మొత్తం 388 ఎకరాల భూమి ఉండాల్సి ఉండగా, రెవెన్యూ అధికారులు నిర్వహించిన ప్రాథమిక సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉందని చెబుతున్నారు. అయితే, ఆ భూమి కేసీఆర్ ఫాంహౌస్‌లో కలిపేసుకున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి ఆయన వ్యవసాయ క్షేత్రంలోని భూములను సర్వే చేయనున్నట్లు తెలుస్తోంది.

అసైన్డ్ భూమి ఎటుపోయింది?

కేసీఆర్ ఫామ్‌హౌస్ హద్దుల లోపలకే ఈ భూమి చేరిందా? అన్న కోణంలో సవివరంగా విచారణ జరపాలని అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల సరిహద్దుల పరిధిలో పూర్తిస్థాయి రీ-సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఈ తేడాని నిగ్గుతేల్చేందుకు నేరుగా కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు రెవెన్యూ శాఖ అధికారులు నోటీసులు జారీ చేసేందుకు సిద్ధమయ్యారు. రెవెన్యూ యంత్రాంగం జారీ చేయనున్న నోటీసుల ప్రకారం కేసీఆర్ కుటుంబ సభ్యులు తమ అధీనంలో ఉన్న భూములకు సంబంధించిన పట్టాదార్ పాస్‌పుస్తకాలు, పాత రికార్డులు , సేల్ డీడ్లతో స్వయంగా విచారణకు హాజరుకావాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఒకవేళ ఈ రీ-సర్వేలో 45 ఎకరాల ప్రభుత్వ లేదా అసైన్డ్ భూమి కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిధిలోనే ఉంటే, దానిని వెంటనే స్వాధీనం చేసుకుని పేద రైతులకు పంచడం, తెలంగాణ అమరుల కాలనీకి కేటాయించడం జరుగుతుందని ఇటీవల సీఎం స్పష్టం చేశారు.



రాజకీయ తుపాన్..

ఈ భూమి వివాదం ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో తుఫాను సృష్టిస్తోంది. బీఆర్ఎస్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా భూ రికార్డుల్లో అవకతవకలకు పాల్పడిందని కాంగ్రెస్ నిరంతరం ఆరోపిస్తూ వస్తోంది. ఇప్పుడు ఏకంగా మాజీ సీఎం ఫామ్‌హౌస్ ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూముల లెక్కింపులోనే ఈ స్థాయిలో వ్యత్యాసాలు వెలుగుచూడటంతో కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. అటు బీఆర్ఎస్ వర్గాలు మాత్రం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ రకమైన మిస్సింగ్ భూముల ప్రచారాన్ని తెరపైకి తెస్తోందని మండిపడుతున్నాయి. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములన్నీ చట్టబద్ధంగా కొనుగోలు చేసినవేనని, రికార్డులు పక్కాగా ఉన్నాయని పార్టీ నేతలు వాదిస్తున్నారు.

ఆరోపణలేనా?

పొలం సరిహద్దులు, రికార్డుల్లో ఉన్న సాంకేతిక లోపాలను చూపుతూ రాజకీయంగా బద్నాం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రాబోయే రోజుల్లో రెవెన్యూ అధికారులు అధికారికంగా నోటీసులు ఇచ్చి, రీ-సర్వేను క్షేత్రస్థాయిలో ప్రారంభించినట్లయితే ఎర్రవల్లి వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది. ప్రధాన రాజకీయ పార్టీల మధ్య ఈ భూపోరాటం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సిందే.



దిల్లీలో అలర్ట్.. ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు

న్యూఢిల్లీ, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ సహా సర్ ప్రక్రియను రద్దు చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ శనివారం ఆందోళనలకు పిలుపునివ్వడంతో దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. రవాణా సదుపాయాలతో పాటు పౌరుల రాకపోకలపైనా నియంత్రణ చర్యలు చేపట్టారు. నగరంలో 45 మెట్రో స్టేషన్లు మూసివేయడంతోపాటు న్యూదిల్లీ, నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే పలు రైళ్లనూ

-2వ పేజీలో



ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారు

- రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

ఎస్ఐఆర్‌కు సంబంధించి కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ పెద్ద తప్పు చేశారని ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రపతితో భేటీ అనంతరం ఇండియా కూటమి నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, మమతా బెనర్జీ, ప్రియాంకా గాంధీ తదితరులు మీడియాతో మాట్లాడారు. "ఓటు చోరీకి సంబంధించి రాష్ట్రపతికి వివరించాం. ఓట్ల చోరీ ఎక్కడెక్కడ జరిగిందో ఆధారాలు అడిగారు. బ్యాలెట్ పత్రాల ద్వారానే ఎన్నికలు జరపాలని కోరాం. ఓట్ల చోరీ జరుగుతోందని దేశం మొత్తానికి తెలుసు. సీఈసీ కార్యాలయం నుంచే

-2వ పేజీలో


ఇప్పటికైనా నిద్రలేవడం సంతోషం..



హైదరాబాద్, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు విసిరారు. బతుకమ్మ కానుకగా 2 కొత్త పథకాలు ప్రారంభిస్తారని తెలిసింది. ప్రభుత్వం వచ్చిన వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారు. వెయ్యి రోజుల తర్వాత అయినా నిద్రలేవడం సంతోషం. మిగిలిన 418 హామీలు ఏమయ్యాయి? రాహుల్ జీ" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. వనపర్తి జిల్లాలో కేసులు నమోదైన రైతులతో కేటీఆర్ ఫోన్‌లో మాట్లాడారు. రైతులంతా ధైర్యంగా ఉండాలన్న కేటీఆర్.. ప్రభుత్వం కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తుందన్నారు. బీఆర్ఎస్ మీకు అండగా ఉంది. అవసరమైన న్యాయ సహాయం చేస్తాం. . సుప్రీం కోర్టు వరకు వెళ్లి అయినా సరే మీ పక్షాన పోరాడుతాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కేసులు ఎత్తివేస్తాం.. స్థానిక నాయకత్వం మీకు అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది. రైతులకు నీళ్లు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం ఇది" అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.వ్యవస్థల కంటే వ్యక్తులు ఎన్నడూ గొప్పవారు కారని, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే తన బాధ్యతల నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ట్విట్టర్ వేదికగా కేటీఆర్ స్పందించారు.మ్యాప్‌లు చూడండి'ఈ దేశం ఎందరో వ్యక్తులను చూసింది, ఎందరో వచ్చారు.. పోయారు. వాటన్నింటినీ తట్టుకుని భారతదేశం ఎంతో బలంగా నిలబడింది, సగర్వంగా ముందుకు సాగుతోంది. అలాంటిది వ్యవస్థలను పక్కనపెట్టి, ఒక్క వ్యక్తిని కాపాడటానికి ఇంతటి తాపత్రయం ఎందుకు?' అని కేటీఆర్

-2వ పేజీలో



ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దు!

- అర్ధరాత్రి రోడ్లపైకొచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
- హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ విజ్ఞప్తి

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

ట్యాంక్‌బండ్‌తో పాటు ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు, కేక్ కటింగ్‌లు చేయవద్దని నగర ప్రజలకు, ముఖ్యంగా యువత, తల్లిదండ్రులకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు. సంతోషంగా జరుపుకో వాల్సిన పుట్టినరోజు వేడుకలు క్షణికావేశం, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్ బండ్‌పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ సమయంలో ఆరేళ్ల పాప పుట్టినరోజు వేడుక జరిపేందుకు కుటుంబ సభ్యులంతా కలిసి ట్యాంక్‌బండ్‌కు రాగా, తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగి పుట్టినరోజు నాడే ఆ చిన్నారితో పాటు కుటుంబ సభ్యుడు దుర్మరణం చెందిన ఘటనను ప్రస్తావించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి కాపాడేందుకు శతవిధాలా

-2వ పేజీలో

డిసెంబర్ 15లోగా మెడికల్ కళాశాల భవనాన్ని పూర్తి చేయాలి

- జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

జగిత్యాల మెడికల్ కళాశాల భవన నిర్మాణాన్ని ఈ ఏడాది డిసెంబర్ 15వ తేదీలోగా తక్షణమే పూర్తి చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ మంజూరు చేసిన జగిత్యాల మెడికల్ కళాశాల భవనాన్ని ఐదేళ్లు గడుస్తున్నా పూర్తి చేయకపోవడం స్థానిక ఎమ్మెల్యే చేతగానితనమేనని జీవన్ రెడ్డి విమర్శించారు. వసతులు లేక విద్యార్థులు సమ్మె చేస్తున్నారని, డిసెంబర్ 15లోగా భవనాన్ని పూర్తి చేయాలని

-2వ పేజీలో

రాహుల్‌ది ప్రమాదకర ధోరణి!

- అనుకూలమైతే ప్రజాస్వామ్యం.. లేకుంటే దుష్ప్రచారమా?
- వ్యవస్థలను శాసించాలనుకోవడం చట్ట విరుద్ధం
- రాజ్యాంగ సంస్థలు మీ జేబు సంస్థలు కావు
- ప్రజల తీర్పును గౌరవించాలి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



హైదరాబాద్, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

రాహుల్‌గాంధీ వ్యవహారశైలి చూస్తుంటే వింత, విచిత్రమైన, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజ్యాంగ, ప్రభుత్వ వ్యవస్థలు వారికి అనుకూలంగా వ్యవహరించినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైనవని ప్రశంసించడం.. లేకుంటే అదే వ్యవస్థలపై దుష్ప్రచారం చేయడం రాహుల్‌కు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ఎన్నికల సంఘం, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), న్యాయవ్యవస్థ, పార్లమెంట్ కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించలేదనే అక్కసుతో ఆయా సంస్థలపై విష ప్రచారం చేయడం, ప్రజల్లో విశ్వసనీయతను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధికోసం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు.పదేపదే అబద్ధాలను ప్రచారం చేయడం, ఆందోళనలకు దిగడం, యువతను రెచ్చగొట్టడం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం రాహుల్ రాజకీయ కుట్రేనని ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒక ప్రకటనను

-2వ పేజీలో

బతుకునీయవే బతుకమ్మా...

సిరులు నింపవే గౌరమ్మా!

- నేటి నుంచి 9 రోజులపాటు పూల పండగ
- ప్రత్యేక లోగో రూపొందిస్తున్న ప్రభుత్వం
- 18న రాజధానిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

రాష్ట్ర సంస్కృతికి ప్రతీక, మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ శనివారం ప్రారంభం కానుంది. రాజధాని హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో వాడవాడలా వేడుకలను ఈ నెల 18 వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్నారు. సచివాలయం, లోక్‌భవన్, శాసనసభ, మండలి సహా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లోనూ సందడి నెలకొననుంది. ఇంటింటా మహిళలు సహజసిద్ధమైన తీరొక్క పూలతో ఇంటింటా బతుకమ్మను పేర్చి... పసుపు, కుంకుమలతో గౌరమ్మను చేసి భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. గ్రామాల కూడళ్లు, ఆలయాల ప్రాంగణాలు, వేదికల వద్దకు ఊరేగింపుగా వెళ్లి... బతుకమ్మ ఆటపాటలతో అలరిస్తారు. రాత్రిపూట అందుబాటులో ఉన్న జలవనరుల్లో భక్తిగా నిమజ్జనం చేస్తారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ ఆ తర్వాత వరుసగా అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు, నానేబియ్యం, అట్ల, అలిగిన, వేపకాయ, వెన్నముద్దల బతుకమ్మల ఉత్సవాలు జరుగుతాయి. చివరిరోజు సద్దుల బతుకమ్మను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలను ప్రతిబింబించేలా ఈసారి ప్రత్యేక లోగోను రూపొందిస్తోంది. డిసెంబరులో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమిట్ ముద్రను అందులో చేర్చనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల ఏర్పాట్లు

బతుకమ్మ నిర్వహణ కోసం ప్రభుత్వపరంగా పురపాలక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సన్నాహాలు చేస్తున్నాయి. పండగ జరిగే ప్రాంతాలు, ఘాట్లు,



మైదానాలకు వెళ్లే రహదారుల మరమ్మతుతోపాటు విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ ఈ ఉత్సవాల సందడి నెలకొంటుంది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలోనూ తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క ఆధ్వర్యంలో శనివారం బహుజన బతుకమ్మ ఉత్సవాలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతాయి.

హైదరాబాద్‌లో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారక కేంద్రం నుంచి వేల సంఖ్యలో మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్‌బండ్ పైకి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద వేడుకల్లో పాల్గొంటారు. కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఉన్న బతుకమ్మ ఘాట్‌తోపాటు నెక్లెస్ రోడ్డులోనూ నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్‌బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే ఆటాపాటల సాంస్కృతిక వైభవం బతుకమ్మ అని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "పువ్వులనే దేవతగా కొలుస్తూ, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ పండగ.. దేశంలోని అన్ని సాంప్రదాయ పండుగల్లో ప్రత్యేకమైనది. తెలంగాణ జీవన విధానానికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సామాజిక సంస్కృతికి దర్పణంగా నిలిచే బతుకమ్మ పండగ.. తెలంగాణ ప్రజల జీవితంలో భాగమైంది. తెలంగాణ తొలి ప్రభుత్వం బతుకమ్మ పండుగకు రాష్ట్ర వేడుకగా హోదానివ్వడమే కాకుండా.. ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసే సాంప్రదాయాన్ని అమలు చేసింది" అని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండగను ఆడపడుచులందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు ఆకాంక్షించారు.ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఆడ బిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు 9 రోజులపాటు ఆడబిడ్డలందరూ ఆటపాటలతో అత్యంత వైభవంగా ఈ పండగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. "ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి.. గౌరమ్మను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించడం తెలంగాణ ప్రత్యేకత. ఇక్కడి ప్రజల సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ఐక్యతకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనం. తెలంగాణ ఆత్మగౌరవానికి, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుంది" అని తెలిపారు.

'కాక్రోచ్'కి పోటీగా 'లాల్ హిట్'

- ప్రధాని మోదీపై దూషణలను నిరసిస్తూ ఢిల్లీలో భారీ ర్యాలీ

న్యూఢిల్లీ, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

దేశ రాజధాని ఢిల్లీలోని జనపథ్ ప్రాంతం శుక్రవారం భారీ ర్యాలీకి వేదికైంది. ఓటర్ల జాబితాలో అక్రమాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) శనివారం జంతర్‌మంతర్‌లో ఆందోళన చేపట్టనున్నట్లు ప్రకటించడం తెల్సిందే. అయితే, బొద్దింకలు వంటి వాటిని చంపే కీటక నాశిని పేరుతో తాజాగా అవతరించిన లాల్ హిట్ జనతా పార్టీ(ఎల్‌జేపీ) పోలీసులపై దాడులను, ప్రధాని మోదీని కించపరచడాన్ని ఖండించింది. జనపథ్ ప్రాంతానికి శుక్రవారం పెద్ద సంఖ్యలో చేరుకున్న ఈ పార్టీ సభ్యులు..'మనవాళ్లెవరైనా సంబంధం లేని బయటి వారిని దూషిస్తున్నా వద్దంటూ వారిస్తుంటాం. అలాంటిది, మన కుటుంబంలోని వ్యక్తి అయిన ప్రధాని మోదీని అనుచిత పదజాలంతో దూషించడం ఏమాత్రం సరికాదు.



మన ప్రముఖులను, జవాన్లను, ఢిల్లీ పోలీసులను దూషించడం ఆపేయాలి. ఇలా దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి'అని ఆ పార్టీకి చెందిన అయాన్ భట్నాగర్ కోరారు. వ్యవస్థలో మార్పు రావాలంటూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలు తప్పుడు మార్గంలో సాగుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు, చట్ట న్యాయం అమలయ్యేందుకు, ప్రజాస్వామ్య వ్యవస్థల గౌరవాన్ని కాపాడేందుకే నిరసన చేపట్టామని భట్నాగర్ తెలిపారు. సీజేపీ వ్యవహరిస్తున్న తీరు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ పాలన వంటి ప్రజాస్వామ్య సంస్థల గౌరవాన్ని దిగజార్చేలా ఉందని ఆరోపించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వారిని పోలీసులు నిర్బంధించి, బస్సుల్లో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనుచిత చర్యలుగా భావించిన వాటిపై ప్రజాస్వామ్యయుతంగా, న్యాయబద్ధంగా వ్యతిరేకిస్తామని ఎల్‌జేపీ అనంతరం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. నేటి యువత ముఖ్యంగా జెన్ జెడ్ ప్రజాస్వామ్య ప్రక్రియల్లో పాలుపంచుకోవాలని, అభిప్రాయ బేధాలకు వాస్తవ సమాచారం, శాంతియుత నిరసనలు, ప్రజాచైతన్యం, చట్టానికి లోబడి ఉండే పరిష్కారం కనుగొనాలని ఎల్‌జేపీ పిలుపునిచ్చింది. దేశమే ప్రథమం, రాజ్యాంగానికి గౌరవం, ప్రజాస్వామ్యమే మనకు గుర్తింపు'అనేదే తమ నినాదమని ఎల్‌జేపీ వివరించింది.

ఈగను చంపడానికి సుత్తిని వాడొద్దు

- శాంతిభద్రతల పేరుతో ప్రజా రవాణాను స్తంభింపజేయొద్దు
- రైళ్లు, మెట్రో సేవలను పూర్తిగా నిలిపివేయడం తగదు
- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

ఈగను చంపడానికి సుత్తిని వాడకూడదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. శనివారం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టనున్న నిరసన సందర్భంగా నగరంలో మెట్రో స్టేషన్లు మూసివేయడం, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లకు వచ్చే రైళ్లను రద్దు చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజా రవాణా సేవలను పూర్తిగా నిలిపివేయడం సరైంది కాదని తేల్చిచెప్పింది. మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దుపై అధికారులు తీసుకున్న చర్యలను సవాలు చేస్తూ సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.బేబీతోపాటు మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన



న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ లాయర్లు కపిల్ సిబల్, గోపాల్ శంకరనారాయణన్, డాక్టర్ ఏఎం సింఘ్వీ, ఎన్.హరిహరన్, వృందా గ్రోవర్ తదితరులు అత్యవసరంగా ఈ అంశాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ధర్మాసనం స్పందిస్తూ.. ప్రజా రవాణా సేవలను పూర్తిగా నిలిపివేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గురుగ్రామ్, గ్రేటర్ నోయిడా, తూర్పు ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ ప్రాంతాల నుంచి ఉపాధి, విద్య, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ సెంట్రల్ ఢిల్లీకి వచ్చే వేలాది మంది ప్రజలు ప్రజా రవాణాపైనే ఆధారపడుతున్నట్లు గుర్తుచేసింది. వారిలో విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు ఉంటారని పేర్కొంది. ప్రతి ఒక్కరికీ సొంత వాహనం ఉండదని, ప్రైవేట్ రవాణా సౌకర్యాలు అందరికీ అందుబాటులో ఉండవని వ్యాఖ్యానించింది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం అధికారులు నియంత్రణ చర్యలు తీసుకోవడంలో అభ్యంతరం లేదని, అయితే నిరసనకారుల కదలికలను నియంత్రించాలనే ఉద్దేశంతో మొత్తం రవాణా వ్యవస్థను నిలిపివేయడం సమంజసం కాదని తేల్చిచెప్పింది. చట్టాన్ని అమలు చేసే అధికారులు పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని.. అయితే, ఆ చర్యలు అవసరానికి మించి ఉండకూడదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. న్యాయపరమైన చర్యల్లో 'నిష్పత్తి సూత్రం'పాటించాలని సూచించారు. శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు అవసరమైన మేరకే ఆంక్షలు విధించాలని, అదేసమయంలో ప్రజలకు రవాణా సౌకర్యాలు పూర్తిగా దూరం కాకుండా చూడాలని అన్నారు. మెట్రో స్టేషన్ల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పూర్తిగా మూసివేయడంపై అభ్యంతరం తెలిపారు. మెట్రో రైళ్ల రాకపోకల సంఖ్యను తగ్గించడం లేదా ప్రయాణికుల కదలికలను నియంత్రించడం ఒక చర్య అయితే, మొత్తం సేవలను నిలిపివేయడం మరో విషయమని జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ వ్యాఖ్యానించారు.

రాహుల్‌ది ప్రమాదకర ధోరణి!

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వారిపైన నిరసనల ద్వారా ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నించడం, అవమానించడం, బెదిరించడం, అసభ్య పదజాలంతో దూషించడం ఒక పథకం ప్రకారం సాగుతున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలను యావత్ దేశ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రధాని పదవి ఈసీ బాధ్యత కాదు!

రాహుల్‌గాంధీని దేశ ప్రజలు విశ్వసించడం లేదని, ప్రజలు ఆయనను అనేక ఎన్నికల్లో తిరస్కరించారని, అది ఎన్నికల సంఘం తప్పు కా దని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించి మిమ్మల్ని ప్రధానమంత్రిని చేయడమో, లేక కాంగ్రెస్‌ను కానీ, బీజేపీని కానీ మరే ఇతర పార్టీనైనా గెలిపించడమో ఎన్నికల సంఘం బాధ్యత కాదు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడం వరకే ఎన్నికల సంఘం బాధ్యత.

ప్రజల్లో విశ్వసనీయతను సంపాదించుకోవడం, ప్రజల మద్దతు కూడగట్టి ఓట్లు పొందడం మీ బాధ్యత. కానీ ఆ విషయంలో మీరు పూర్తిగా విఫలమవుతున్నారు' అని పేర్కొన్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పులు తమకు అనుకూలంగా లేనప్పుడు వాటిని తప్పుపట్టడం రాహుల్‌గాంధీకి అలవాటుగా మారిందన్నారు. బాధ్యతాయుతమైన కీలకమైన ప్రతిపక్ష నేత స్థానాన్ని తప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం దిగజార్చుతున్నారని, అగౌరవ పరుస్తున్నారని పేర్కొన్నారు.

భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ కుప్పకూలి పోయిందంటూ విదేశీ గడ్డపై ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని, మీ కుటుంబం పాలించే రాజరిక వ్యవస్థ కాదన్నారు. మీ రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా నిర్ణయాలు ఇవ్వడానికి రాజ్యాంగ సంస్థలు మీ జేబు సంస్థలు కావు, అధికారులు మీ వ్యక్తిగత సేవకులు కారు అనే విషయాన్ని అర్థం చేసుకోవాలని హితవు పలికారు. చేయడ ం రాహుల్‌కు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ట్రావెల్ గైడ్స్ చదవండిఎన్నికల సంఘం, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), న్యాయవ్యవస్థ, పార్లమెంట్ కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించలేదనే అక్కసుతో ఆయా సంస్థలపై విష ప్రచారం చేయడం, ప్రజల్లో విశ్వసనీయతను దెబ్బతీయ డమేనని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. పదేపదే అబద్ధాలను ప్రచారం చేయడం, ఆందోళనలకు దిగడం, యువతను రెచ్చగొట్టడం, ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం రాహుల్ రాజకీయ కుట్రేనని ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒక ప్రకటనను విడుదల చేశారు. రాజ్యాంగబద్ధమైన



ఫాం-7 తొలగింపు దరఖాస్తులపై ఈసీ పరిమితి

న్యూఢిల్లీ, అక్టోబరు 09 (ప్రజాతీర్పు)

జాబితాల నుంచి పేర్లను తొలగించాలంటూ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందజేస్తున్నారంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. ఈ దరఖాస్తులపై పరిమితి విధించింది. ఫాం-7కు సంబంధించి ఒక్కో వ్యక్తి గరిష్టంగా 10 దరఖాస్తులను మాత్రమే అందజేయాలని స్పష్టం చేసింది. అధికారులు అంతకుమించి ఆమోదించబోరని పేర్కొంది. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ దుర్వినియోగం కాకుండా, అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించకుండా నిరోధించడానికే ఈ నిర్ణయం తీసుకున్నామంది. పరిమితి వల్ల అధికారులపై పనిభారం తగ్గుతుందని కూడా ఈసీ వివరించింది. ఇలాంటి దరఖాస్తులను పరిశీలించిన తర్వాత అధికారులు ఆ ఓటర్లకు నోటీసులు జారీ చేస్తారు. వారి వాదనలను వ్యక్తిగతంగా విని, తగు ఆధారాలను పరిశీలించి సంతృప్తి చెందినట్లయితే తొలగింపు అభ్యర్థనను కొట్టిపారేస్తారు.

దిల్లీలో అలర్ట్.. ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు రద్దు చేశారు. వీటితోపాటు సెంట్రల్ దిల్లీలో ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు విధిస్తూ తాజాగా నిర్ణయం తీసుకున్నారు.

కీటకాన్ని చంపడానికి సుత్తి వాడతారా?: దిల్లీలో ఆంక్షలపై సుప్రీం

జంతర్ మంతర్‌కు నాలుగు కిలోమీటర్ల పరిధిలో శుక్రవారం రాత్రి 10గంటల నుంచి శనివారం రాత్రి 10 వరకు ఇంటర్నెట్ సేవలపై ఆంక్షలు అమల్లో ఉండనున్నట్లు దిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నాయి. ఈ నిర్దేశిత ప్రాంతాలు మినహా దిల్లీ అంతటా మొబైల్ సేవలు యథాతథంగా కొనసాగుతాయని తెలిపాయి. శనివారం ఆందోళనల నేపథ్యంలో న్యూదిల్లీ జిల్లాను 20 జోన్లుగా విభజించి.. ఆందోళనల కట్టడి ప్రణాళికను అమలు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

విపక్ష ఎంపీల కీలక భేటీ..

దిల్లీలో ఆందోళనల వేళ.. ఇండియా కూటమి ఎంపీలు సంవిధాన్ సదన్ (పాత పార్లమెంటు భవనం) సెంట్రల్ హాలులో భేటీ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ విషయంపై కీలకంగా చర్చించారు.

డిసెంబర్ 15లోగా మెడికల్ కళాశాల భవనాన్ని పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం విద్యుత్ కోతలతో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, ఎస్‌ఆర్ఎస్పీ నుండి 6 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా ఏర్పడి దశాబ్దం పూర్తయిన సందర్భంగా ఈ నెల 12న 'జిల్లా దశాబ్ది ఉత్సవాలు' ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పాత బస్టాండ్ నుండి అంగడి బజార్ వరకు భారీ ర్యాలీ చేపట్టి, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జేఏసీ నాయకులు, కవులు, కళాకారులను సన్మానించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, ఉద్యమకారులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత, హరిచరణ్ రావు, వెంకటేశ్వర రావు, తాటిపర్తి దేవేందర్ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇప్పటికైనా నిద్రలేవడం సంతోషం..

(మొదటి పేజీ తరువాయి)

నిలదీశారు. 140 కోట్ల మంది భారతీయుల ప్రాథమిక హక్కుల కంటే ఆ ఒక్క వ్యక్తి ఎలా గొప్పవాడయ్యాడని ప్రశ్నించారు.

భారతదేశపు మూల సిద్ధాంతాలను, ఆత్మను తుంగలో తొక్కుతూ సమాంతర వ్యవస్థలను నిర్మించాలని చూసేవారికి కాలం చెల్లిందని హెచ్చరించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియలో జరిగిన తీవ్ర అక్రమాలు, అవకతవకలపై భారత అత్యున్నత న్యాయస్థానం స్పందించాలని కోరారు. సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించి, సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

అన్ని చోరీలు జరుగుతున్నాయి. ఓట్ల చోరీలో మోదీ ఆర్కిటెక్.. అమిత్ షా, జ్ఞానేశ్ అమలు చేస్తున్నారు. ఓట్ల చోరీపై ఆలోచించి చర్యలు తీసుకుంటామని రాష్ట్రపతి చెప్పారు" అని రాహుల్ గాంధీ అన్నారు.రాష్ట్రపతి ముర్ముకు మెమోరాండం ఇచ్చామని, ఓటు చోరీకి సంబంధించి వివరించామని ఖర్గే మీడియాకు తెలిపారు. దీనిపై సంబంధిత వర్గాలతో మాట్లాడతానని రాష్ట్రపతి చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. "హరియాణా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బిహార్, దిల్లీ, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయి. ఈవీఎంలు, ఓటర్ల జాబితాలను భాజపా తారుమారు చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి. సీఈసీ, ఎన్నికల కమిషనర్లకు జీవితకాల రక్షణ కల్పించే 2023 చట్టాన్ని రద్దు చేయాలి. సర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 13.30 కోట్ల మంది పేర్లను వెంటనే తిరిగి చేర్చాలి. ఓట్ల చోరీకి సంబంధించి ఆధారాలు సమర్పించిన గత రెండేళ్ల అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేయాలి. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలి" అని కూటమి నేతలు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్యాంక్‌బండ్‌పై ప్రమాద స్థలాన్ని పరిశీలించినట్లు వెల్లడించారు. అక్కడ జరుగుతున్న ప్రమాదాల నివారణపై వివిధ ప్రభుత్వ విభాగాలతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించామని వివరించారు. పుట్టినరోజు అనేది కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వేడుకని, దానిని ఇళ్ల వద్ద లేదా ఏదైనా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే జరుపుకోవాలని స్పష్టం చేశారు. అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై జనసంచారం తక్కువగా ఉండటంతో వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకొస్తుంటాయని, అలాంటి సమయంలో చిన్నపిల్లలను వెంటేసుకుని నడిరోడ్డుపైకి రావడం ఏమాత్రం వివేకం కాదన్నారు. అసలు ట్యాంక్‌బండ్‌పై ఇలాంటి వేడుకలు నిర్వహించడం నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధమని, గతంలోనే జీహెచ్ఎంసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. పోలీసులు నిరంతరం అక్కడికి వచ్చేవారిని వెనక్కి పంపిస్తున్నప్పటికీ, అర్ధరాత్రి పూట మళ్లీ వచ్చి వేడుకలు చేసుకోవడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.కేవలం క్షణికానందం కోసం చేసే పొరపాట్ల వల్ల అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని హెచ్చరించారు. ఇకపై ఎవరూ కూడా అర్ధరాత్రి వేళల్లో ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల వద్దకు వచ్చి సంబరాలు చేసుకోవద్దని, సిటీ పోలీసులకు సహకరిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు.

వేములవాడ వంద పడకల ఆసుపత్రిలో సీ-ఆర్మ్ సేవలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ శ్రీనివాస్

(పాష సయ్యద్, ప్రజాతీర్పు
వేములవాడ) అక్టోబర్ 09:

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు చిన్నారుల్లో పోషకాహార లోపం, పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలో 9వ పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహిక సీమంతాలు, అన్న ప్రాసనలు నిర్వహించారు. ఆసుపత్రిలో బేరా యంత్రాన్ని ప్రారంభించారు. డీఈఐసీ కేంద్రంలో దాదాపు 18 మంది పిల్లలు ఫిజియోథెరపీ ద్వారా శారీరక ఇబ్బందులు దూరమై ఇప్పుడు నడుస్తున్నారని పలువురు తల్లితండ్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు.

అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలి

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. తాను ఆకస్మిక తనిఖీకి వచ్చినప్పుడు బేరా యంత్రం వినియోగంలో లేదని గుర్తు చేశారు. దానికోసం ప్రత్యేక గది, ఇతర ఏర్పాట్లను చేయించి.. వినియోగంలోకి తీసుకు వచ్చామని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.







వింధ్యావాలి హై స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థినుల ఆటపాటలు

(జక్కుల శ్రీకాంత్ కరీంనగర్ ప్రజా తీర్పు ప్రతినిధి)అక్టోబర్ 10:



కరీంనగర్‌లోని మెహర్‌నగర్ రోడ్ నంబర్ 5లో ఉన్న వింధ్య వాలి స్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో విద్యార్థినులు అందంగా బతుకమ్మలను పేర్చి ప్రదర్శించారు. బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, సంప్రదాయ ఆటపాటలతో పాటు దాండియా నృత్యాలు చేసి సందడి చేశారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, సంప్రదాయాలకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం ద్వారా ప్రకృతి ఆరాధనతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను కూడా చాటి చెప్పవచ్చన్నారు. బతుకమ్మ పాటలు, ఆటలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయని తెలిపారు. భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేయడంలో ఇలాంటి పాఠశాల కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పృథ్వి రావు, పాఠశాల ప్రిన్సిపాల్ జి. ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యా భారతి ఉన్నత పాఠశాలకు జాతీయస్థాయి అవార్డు

- తాండూర్ కేంద్రంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల జాతీయస్థాయిలో మరో అవార్డు

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 9

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల జాతీయ స్థాయిలో మరో అవార్డు దక్కించుకుంది సౌత్ ఇండియా ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026 లో దేశవ్యాప్తంగా అత్యుత్తమ పాఠశాలలను గుర్తించి అవార్డులు అందజేయగా వాటిలో విద్యా భారతి ఉన్నత పాఠశాల కు జాతీయస్థాయిలో డైనమిక్ స్కూల్ అవార్డు లభించినట్టు విద్యా భారతి పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్ తెలిపారు బోధన అంశాలలో విభిన్నత అంశంలో పాఠశాలకు ఈ అవార్డు లభించిందని పాఠశాల డైరెక్టర్ శరత్ కుమార్ తెలిపారు హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకోవడం సమస్త పనితీరుకు గర్వకారణమని అన్నారు అవార్డు ప్రధానంలో అకాడమీక్ డైరెక్టర్ సౌమ్య రావు కూడా పాల్గొన్నట్లు తెలిపారు పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది అంకితభావంతో చేసిన కృషివల్లే ఈ అవార్డు వచ్చిందని విద్యా భారతి సంస్థ చైర్మన్ ఆగమ రావు సిబ్బందిని అభినందించారు.



బొగ్గు టిప్పర్ డ్రైవర్ శీను కుటుంబానికి, ఆర్థిక సహాయం అందజేసిన- టియుసిఐ

- 26,వేల రూపాయలు. కింటన్నర బియ్యం
- పాయం వెంకన్నగుగులోత్ మదార్

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 09

శుక్రవారం కాలనీ తండాకు చెందిన లాకావత్ శీను డ్రైవర్, చిత్రపటానికి పూలమాలతోలి నివాళులర్పించిన మోటార్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ అనుబంధం రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న గూగులోథ్ మదర్, అనంతరం మృతుడికుటుంబానికి,26, వేల రూపాయల తో పాటు కింటన్నర బియ్యం, ఇవ్వడంలిజరిగిందన్నారులి. అనంతరం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 1వ,తారీకు నాడు అనారోగ్యంతో శ్రీను డ్రైవర్ చనిపోయాడని తోటి డ్రైవర్లు ఇతర వారి సహకారంతో ఈ ఆర్థిక సహాయం యూనియన్ ద్వారా చేయటం జరిగిందని అన్నారు. డ్రైవర్ శీను కొయ్యగూడెం ఓసి ప్రారంభమైనప్పటి నుండి, బొగ్గు టిప్పర్లకు డ్రైవర్గా సుదీర్ఘ కాలం పాటు డ్రైవర్ గా పనిచేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి బ్రాంచి కార్యదర్శి గుగులోతు మదర్. చింటూ. రమేష్. రాము.చోటు. పవన్. మోకాళ్ళ చంద్రశేఖర్.బుచ్చయ్య. నాగరాజు. అశోక్. వంశి. అనిల్. తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ

- ఘనంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

(జక్కుల శ్రీకాంత్. కరీంనగర్. ప్రజా తీర్పు ప్రతినిధి అక్టోబర్ 10)

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. రామకృష్ణ అన్నారు. కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థినులు చదువుతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి ఆచరించాలని సూచించారు. ప్రకృతితో అనుబంధం, మహిళల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకువచ్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డా. ఎం. అర్చనను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. కడారు సురేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ పి. నితిన్, టి. రాజయ్య, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎలగందుల మోడల్ స్కూల్ విద్యార్థిని ఆర్థిక ఎంపిక

(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) కరీంనగర్ అక్టోబర్ 10



ఎలగందుల మోడల్ స్కూల్‌కు చెందిన ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎం. ఆర్థిక అండర్-19 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎ+ఖీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఆర్థిక పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ ఎర్రం హరీష్, ఉపాధ్యాయ బృందం ఆర్థికను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఇదేనా రామరాజ్యం? ఇదేనా బీజేపీ పాలన?

- బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో జాప్యంపై సోహన్ సింగ్ తీవ్ర విమర్శలు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 09



కరీంనగర్ నగరంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు సంబంధించి టెండర్ల ప్రక్రియలో జాప్యం జరుగుతోందంటూ 58వ డివిజన్‌కు చెందిన అడ్వకేట్ సోహన్ సింగ్ బీజేపీ పాలకులపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో కరీంనగర్ నగరపాలక సంస్థలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన మేయర్లు ఉన్న సమయంలో వినాయక చవితి, బతుకమ్మ పండుగల ఏర్పాట్లపై బీజేపీ నాయకులు ఆందోళనలు నిర్వహించి, హిందూ పండుగలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం కరీంనగర్ ప్రజలు బీజేపీకి మెజారిటీ ఇచ్చి మేయర్ పదవిని అప్పగించిన నేపథ్యంలో, బతుకమ్మ పండుగ అక్టోబర్ 11న జరగనుండగా, సంబంధిత టెండర్ అక్టోబర్ 13న తెరిచి, అక్టోబర్ 16న వర్క్ ఆర్డర్ ఇవ్వనున్నట్లు చెబుతున్నారని సోహన్ సింగ్ పేర్కొన్నారు. పండుగ పూర్తయిన తర్వాత టెండర్ ప్రక్రియ, వర్క్ ఆర్డర్ ఉంటే ఏర్పాట్లు ఎప్పుడు చేస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో హిందూ పండుగల పేరుతో ఆందోళనలు చేసిన బీజేపీ నాయకులు, ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు పండుగ ఏర్పాట్ల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ పండుగలపై ప్రేమ ఉందని చెప్పుకుంటూ, ఆచరణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. "హిందూ పండుగల విషయంలో మాటలకు, చేతలకు తేడా ఉండకూడదు. పండుగలకు ముందే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి" అని సోహన్ సింగ్ డిమాండ్ చేశారు.

భవానీ దీక్ష స్వీకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

- 11 రోజులపాటు అమ్మవారి సేవలోనే.. నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన మహాశక్తి ఆలయం

(జక్కుల శ్రీకాంత్, కరీంనగర్ .ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 10

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్షను స్వీకరించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ చేసి, ఎర్రని వస్త్రాలు ధరించి దీక్షను ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజులపాటు దీక్షలో కొనసాగనున్న ఆయన, దసరా వరకు ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో పాల్గొననున్నారు. ప్రజలు తమ సమస్యలపై మంత్రిని కలిసేందుకు వీలుగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక టెంట్‌ను ఏర్పాటు చేశారు.

విద్యుద్దీపాలతో ఆలయానికి ఆధ్యాత్మిక శోభ

దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ పరిసరాల్లో విద్యుద్దీపాలు ఏర్పాటు చేయడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలతోపాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల నిర్వహణను బండి సంజయ్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.



రోజూ వేలాది మంది భక్తులకు అన్నప్రసాదం

నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భవానీ దీక్షాధారులు, భక్తులకు ఉచిత ప్రసాదంతోపాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించనున్నారు. ప్రతిరోజూ ఐదు వేల నుంచి పది వేల మంది భక్తులకు భోజనం, అల్పాహారం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీక్షాధారులు ప్రత్యేక పూజలు నిర్వహించుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు.

ఏటేటా పెరుగుతున్న భవానీ దీక్షాధారుల సంఖ్య

శ్రీ మహాశక్తి ఆలయాన్ని 16 ఏళ్ల క్రితం ప్రతిష్ఠించారు. తొలినాళ్లలో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాటు కొద్దిమంది భక్తులు మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలాధారణ చేసి దీక్ష చేపట్టేవారు. కాలక్రమేణా అమ్మవారిపై భక్తి విశ్వాసాలు పెరగడంతో దీక్ష స్వీకరించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. గత రెండేళ్లుగా దుర్గామాల ధరించే యువకుల సంఖ్య వేలల్లోకి చేరినట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన ఎరుపు రంగు వస్త్రాలు ధరించి దీక్ష చేపడుతున్న భక్తులు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ మహాశక్తి ఆలయం భవానీ దీక్షాధారులు, భక్తులతో సందడిగా మారనుంది. నవరాత్రి దీక్ష, మండల దీక్ష వంటి వివిధ రూపాల్లో భక్తులు అమ్మవారిని ఆరాధిస్తూ ఆశీస్సులు పొందాలని సంకల్పిస్తున్నారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు పూజలు, అన్నప్రసాదం, ఇతర సౌకర్యాలు అందించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తిభావంతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి.

నిర్ణీత గడువులోగా జగిత్యాల మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 9.



మెడికల్ కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆర్అండ్బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్ ఆదేశాల మేరకు ఆర్అండ్బీ ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, మెడికల్ కళాశాల విద్యార్థి నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనుల పురోగతి, విద్యార్థుల సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు.

జగిత్యాల మెడికల్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్అండ్బీ ఇంజినీరింగ్ శాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కళాశాలలో ఇంకా పూర్తికావాల్సిన నిర్మాణ పనులను గుర్తించి, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా తరగతి గదులు, ఇతర అవసరమైన వసతులను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాలని తెలిపారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్బీ ఇంజినీరింగ్ అధికారులు నిర్మాణ పనులన్నింటినీ విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్కు, విద్యార్థి నాయకులకు హామీ ఇచ్చారు. పనుల పూర్తిలో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మెడికల్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, వారి సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో పి. మధుసూదన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ఆర్అండ్బీ ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

11 కేవీ హెచ్టీ విద్యుత్ కనెక్షన్లకు ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీలు

- ప్రతి కేవీఏ కాంట్రాక్టెడ్ డిమాండ్కు రూ.4,078 ఛార్జీ
- వినియోగదారులకు పారదర్శకత, స్పష్టత, వేగవంతమైన సేవలు: ఎస్ఈ విజయేందర్ రెడ్డి

(ఇర్ఫాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 09



11 కేవీ స్థాయిలో అర్హత కలిగిన హైటెన్షన్ (హెచ్టీ) విద్యుత్ కనెక్షన్లు, అదనపు లోడ్లకు ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీల విధానం అందుబాటులోకి వచ్చిందని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఏ. విజయేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీ ఈఆర్సీ) జారీ చేసిన రెగ్యులేషన్ నంబర్ 07 ఆఫ్ 2026 ద్వారా ఈ విధానం అమల్లోకి వచ్చినట్లు వివరించారు. “లైసెన్సీ బాధ్యతలు --- అభ్యర్థనపై విద్యుత్ సరఫరా” (ాఅఇవఅంవవ'ం ణజ్ఎ టశీతీ ాబజూజూశ్రీఎ శీట జుశ్రీవఇతీఅఇజ్ఎ శీఅ =వనబవర్) నిబంధనలకు చేసిన మూడవ సవరణలో భాగంగా ఈ మార్పులు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన హెచ్టీ వినియోగదారులకు సర్వీస్ లైన్ ఛార్జీల విషయంలో స్పష్టమైన, ఏకరీతి విధానం అమలవుతుందని తెలిపారు.

ప్రతి కేవీఏకు రూ.4,078 ఛార్జీ

కొత్త నిబంధనల ప్రకారం, ఇప్పటికే విద్యుదీకరించిన 11 కేవీ కామన్ ఫీడర్ నుంచి ఓవర్హెడ్ లైన్ ద్వారా ఒక కిలోమీటరు పరిధిలో ఉన్న అర్హత కలిగిన కొత్త 11 కేవీ హెచ్టీ కనెక్షన్లు, అదనపు లోడ్లకు సరఫరా కల్పించేందుకు ప్రతి కేవీఏ కాంట్రాక్టెడ్ డిమాండ్కు రూ.4,078 సర్వీస్ లైన్ ఛార్జీ వర్తిస్తుందని ఎస్ఈ వివరించారు. దీంతో వినియోగదారులకు కనెక్షన్ కోసం అయ్యే సర్వీస్ లైన్ వ్యయంపై ముందుగానే స్పష్టత లభిస్తుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన, ప్రాసెసింగ్లో ఏకరూపత పెరగడంతో పాటు సేవల మంజూరు ప్రక్రియ మరింత సరళంగా, వేగంగా సాగేందుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో 11 కేవీ స్థాయిలో స్థల పరిశీలన, సాంకేతిక అంచనాల ఆధారంగా సర్వీస్ లైన్ వ్యయాన్ని నిర్ణయించాల్సి వచ్చేదని పేర్కొన్నారు. కొత్త విధానం అమలుతో నిబంధనలకు లోబడి అర్హత కలిగిన కనెక్షన్లకు అంచనాలపై ఆధారపడే అవసరం తగ్గి, దరఖాస్తుల ప్రాసెసింగ్ సులభతరమవుతుందని వివరించారు.

పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు ప్రయోజనం

కొత్త విధానం వల్ల పారిశ్రామిక, వాణిజ్య, ఐటీ తదితర రంగాల్లో కొత్త విద్యుత్ కనెక్షన్లు లేదా అదనపు లోడ్ల కోసం దరఖాస్తు చేసే అర్హత కలిగిన వినియోగదారులకు ఖర్చుపై ముందస్తు అవగాహన ఏర్పడుతుందని విజయేందర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ కనెక్షన్ల మంజూరులో పారదర్శకత, సమయపాలన పెరగడం ద్వారా పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు అవసరమైన విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పన మరింత సులభతరం అవుతుందని చెప్పారు. ఏకరీతి సర్వీస్ లైన్ ఛార్జీలు పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని బలోపేతం చేయడంలో కూడా దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తూ, వినియోగదారులకు పారదర్శకమైన, సమర్థవంతమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు కొనసాగిస్తున్నామని ఎస్ఈ తెలిపారు.



రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

పిట్లం / అక్టోబర్09(ప్రజా తీర్పు):

రైతులకు పంటలు ఎండిపోకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ పిట్లం అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా రైతు ధర్నా నిర్వహించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ను నిరంతరాయంగా అందించాలని, విద్యుత్ సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు.ఆయన మాట్లాడుతూ...వ్యవసాయానికి విద్యుత్ ఎంతో కీలకమని, సరైన సమయంలో విద్యుత్ సరఫరా అందకపోతే పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతుల సాగు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పంటలకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు వ్యవసాయ రంగానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించడం ద్వారా రైతులకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

జుక్కల్, అక్టోబర్ 09, ప్రజా తీర్పు

మహిళల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. శుక్రవారం జుక్కల్ మండలం పెద్ద గుల్ల గ్రామంలో సర్పంచ్ మాధవరావు దేశాయ్తో కలిసి రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. ఐకేపీ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందిస్తూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. మహిళా సంఘ భవనం వారి సమావేశాలు, కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



పచ్చిగా ఉందని తరుగు పేరుతో నష్టపోతున్న ఆయిల్ పామ్ రైతులు

- ఖాతాల్లో డబ్బులు తిరిగి జమ చేయాలని డిమాండ్...
- ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కలెక్షన్ సెంటర్లను పెంచాలి...
- గెలల కొనుగోలు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి...
- ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి...

కురవి అక్టోబర్ 09(ప్రజా తీర్పు విలేఖరి)

ఆయిల్ ఫామ్ గెలల అమ్మకాల్లో కాంట్రాక్టర్ రకరకాల కొర్రిల తో టన్నుకు 10 కిలోల చొప్పున కట్ చేయడంతో రైతు ఎంత నష్టపోతున్నాడో తిరిగి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని,కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి ఆయిల్ పెడ్ అధికారులను డిమాండ్ చేశారు.కురవి మండలం కందికొండ ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు సెంటర్ ను సందర్శించిన సందర్భంలో సుధాకర్ రెడ్డి అక్కడి రైతులతో మాట్లాడిన మానుకోట జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెద్ద ఎత్తున కొనసాగుతుండగా గెలల కొనుగోలుకు తోర్రూర్,కశీదికొండ,కేసముద్రం లో ఏర్పాటు చేయగా మూడు కేంద్రాలకు ఒకరే కాంట్రాక్టర్ గా ఉండడం,పచ్చిగా ఉన్నాయి,తరుగు వస్తుందని ఒక్కో టన్నుకు 10 కిలోల చొప్పున కట్ చేయడంతో ఇప్పటివరకు రైతులు దాదాపు 32 లక్షల రూపాయలు నష్టపోయారని దీనిపై ఆయిల్ ఫెడ్ అధికారులు విచారణ కొనసాగుతున్నప్పటికి త్వరితగతిన ముగించి తరుగు పేరుతో నష్టపోయిన రైతుల ఖాతాల్లో తిరిగి డబ్బులు జమ చేయాలని,మూడు సెంటర్లకు ఒక్కరే కలెక్షన్ ఇన్చార్జి ఉండడంతో రైతులకు పలు ఇబ్బందులు కలుగుతున్నందున కలెక్షన్ ఇంచార్జిలను పెంచాలని,9600 ఎకరాల్లో ఇప్పటికే ఆయిల్ ఫామ్ సాగు కొనసాగుతుండగా ఇంకా పెద్ద ఎత్తున సాగుకు రైతులు మొగ్గు చూపడం వలన కలెక్షన్ కేంద్రాలను పెంచాలని, గోపాలగిరిలో ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవకతవకలు జరగకుండా ఆయిల్ ఫేడ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు కలెక్షన్ ఇంచార్జ్ కపిల్,రైతులు మల్లా రెడ్డి,నాగరాజు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో బైక్ ర్యాలీని ప్రారంభించిన డిఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 9

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ హెచ్ ఐ వి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా అవగాహన కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఐబి చౌరస్తా వరకు బైక్ ర్యాలీని ప్రారంభించి నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కళాజాత టీం ద్వారా జిల్లాలో అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలియజేసినారు దీనివలన ప్రజలలో యువతలో హెచ్ఐవి పట్ల అపోహాలను తొలగించి హెచ్ఐవి బాధితుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను తగ్గించి వారికి అండగా నిలవడం సురక్షితమైన జీవన విధానాలు ముందస్తు పరీక్షల ప్రాధాన్యత గురించి తెలియజేపడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేసినారు జిల్లాలో ఇప్పటివరకు 28 32 హెచ్ఐవి కేసులు నమోదు అయినవి మీరందరికి చికిత్సలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగినది అదేవిధంగా మంచిర్యాల జిల్లాలు రాష్ట్రంలోనే హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమంలో 95 95 95 ద్వారా మొదటి స్థానంలో ఉంచడం జరిగినది జిల్లాలో నమోదు అయిన హెచ్ఐవి కేసులు డ్రీమ్స్ ప్రభుత్వ ఆసుపత్రి అదిలాబాదులో రామగుండం కేంద్రాలలో ఏఆర్టి చికిత్సలు పొందుతున్నారు అదేవిధంగా వైరస్ నియంత్రణలో వచ్చింది ముఖ్యంగా శరీరంలో వైరస్ లోడ్ తగ్గడం వలన బాధితుల ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా ఇతరులకు ఈ వైరస్ వ్యాపించే ప్రమాదం తగ్గిపోతుంది కావున జిల్లాలో యువత పాత్ర ఎంతో కీలకము భవిష్యత్తు తరాలను హెచ్ఐవి బారిన పడకుండా రక్షించడంలో యువత చురుకైన పాత్ర పోషించాలి అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖనే కాకుండా జిల్లాలోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి నిర్మూలన లక్ష్యము మనము మన మంచిర్యాల జిల్లాను హెచ్ఐవి రహిత జిల్లాగా మార్చడానికి అవగాహన కలిగిస్తూ ముందుకెళ్లాలి అని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,దిశా హెచ్ఐవి కోఆర్డినేటర్ నీలిమ,జిల్లా వైద్య బృందం కాకిరాల వెంకటేశ్వర్లు,ధూప్ సింగ్,రషీద్,ఆర్ఎస్ పద్మ, సురేందర్,శ్రీనివాస్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఎన్జీవోలు హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమంలో పాల్గొంటున్న ఎన్జీవోలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- నూతన కార్యవర్గ సభ్యులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందనలు

(ఇర్ఫాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 09

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికల ద్వారా ఎంపికైంది. డిప్యూటీ కోఆపరేటివ్ ఆఫీసర్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని సూచించారు. మానవతా దృక్పథంతో, సేవాభావంతో ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని, రక్తదానం, ఆరోగ్య సేవలు, విపత్తుల సమయంలో సహాయక కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.

నూతన కార్యవర్గ వివరాలు

- చైర్మన్: సంగెం లక్ష్మణరావు



- వైస్ చైర్మన్: ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి
- చీఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్: పెండ్యాల కేశవరెడ్డి
- స్టేట్ ఈసీ మెంబర్: కుందారపు మహేశ్వర్
- కోశాధికారి: గోనె శ్రీనివాస్
- యూత్ కోఆర్డినేటర్: మొగలోజు రాకేష్

జిల్లా కార్యవర్గ సభ్యులుగా కోలా అన్నారెడ్డి, పెద్ది విద్యాసాగర్, చిదుర సురేష్, పి. శ్రీహరి రెడ్డి, రాగి శ్రీనివాస్, సాయిని నరేందర్, హనుమాండ్ల రాజిరెడ్డి, కానపర్తి మనోహర్ రావు, ఎలుగందల మునీందర్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించి, అవసరంలో ఉన్న ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, టీఎన్జీవోల సంఘం కరీంనగర్ టౌన్ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు పాల్గొన్నారు.



మాన్యవార్ కాన్షిరాం వర్ధంతి వేడుకలు

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు ఎండపల్లి) అక్టోబర్ 09 :

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యవార్ కాన్షిరాం 20వ వర్ధంతి వేడుకలను దళిత సంఘం రాష్ట్ర నాయకులు సుంచు మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్మారం మండలం పత్తిపాక ఎక్స్ రోడ్ లో గల అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూ కాన్షిరాం బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం, బహుజనుల రాజ్యాధికారం కోసం ఆయన చేపట్టిన ఉద్యమాలను స్మరించుకుంటూ కొనియాడారు. కాన్షిరాం ఆశయ సాధనకు ప్రతి బహుజనుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన నాయకులు మెట్ పల్లి నరేష్, వాడ్కాపురం రవి, దీకొండ రమేష్, నేరెళ్ల లక్ష్మీరాజం, నేరెళ్ల దుర్గయ్య, నేరెళ్ల మల్లయ్య, న్యాతరి కనకయ్య, కుమ్మరి రాములు, గడ్డం భూమయ్య, గడ్డం సత్తయ్య, పులి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



శివ పరాశక్తి పీఠానికి నాగ సాధువుల రాక...

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 9 ప్రజా తీర్పు

కాశీ నుంచి వచ్చిన నాగ సాధువులతో శివపరాశక్తి పీఠం ఆధ్యాత్మికత ను పెంపొందించుకోవడంతోపాటు శివనామ స్మరణతో పీఠం మారబోయింది. ఆధ్యాత్మిక పరిమళాలు.. పరమశివుడిపై అపార భక్తి భావం నిండిన వాతావరణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని శివ పరాశక్తి పీఠంప్రత్యేక ఆధ్యాత్మిక సందర్శనకు శుక్రవారం వేదికైంది. కాశీలోని బడా హనుమాన్ ప్రాంత అఖాడాకు చెందిన ఎనిమిది మంది నాగ సాధువులు పీఠాన్ని సందర్శించి, పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ పరాశక్తి పీఠం ప్రాముఖ్యతను తెలుసుకుని వచ్చిన నాగ సాధువులు పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీతో పీఠం విశిష్టత గురించి మాట్లాడారు. అనంతరం పీఠంలోని శివయ్యను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో శుభాభిషేకాలు, పూజలు చేశారు. కాశీ క్షేత్రానికి చెందిన నాగ సాధువులు పీఠాన్ని సందర్శించడం స్థానికంగా ఆధ్యాత్మిక ప్రాధాన్యతను సంతరించుకుంది.

గురూజీ చేతిలో స్ఫటిక లింగం సృష్టించి అందజేత.

ఈ సందర్భంగా నాగ సాధువులు పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీ చేతిలో పూలు ఉంచి, తమ మహిమలతో స్ఫటిక లింగాన్ని సృష్టించి అందజేశారు. ఈ ఘటన పీఠంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సనాతన ధర్మ సంప్రదాయాల్లో శివారాధనకు, స్ఫటిక లింగానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సందర్భంగా భక్తులు గుర్తుచేసుకున్నారు. కఠోర నిష్ఠతో, అచంచల శివభక్తితో ఆధ్యాత్మిక జీవనం సాగించే నాగ సాధువులు తమ పీఠాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నామని పీఠాధిపతి మనోహర్ రాజు గురూజీ, ఆయన సతీమణి పద్మ తెలిపారు. పరమశివుడి అనుగ్రహంతో పీఠానికి వచ్చిన సాధువులకు స్వాగతం పలుకుతూ, వారి సందర్శన తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనికీ .. సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి...

- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి.

కోరుట్ల, అక్టోబర్ 9 ప్రజాతీర్పు

ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.గర్భిణీ మహిళల కు సేవలు ఏవిదంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు.గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్,ఏ ఎన్ ఎం ,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను, ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు.సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు చైతన్య సుధ, విజయలక్ష్మి వైద్యులు వినోద్, రమేష్, లక్ష్మీ, సూపర్వైసర్ లు ధనుంజయ, నాగభూషన్, నరేందర్,రబ్బానీ, రియాజ్, ఇమ్రాన్, ల్యాబ్ సాజిద్ అలీ,, శ్రీధర్, చారి,మిరియం ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.



ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 9.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో మరియు కృష్ణానగర్, శివవీధి, విద్యానగర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత లిడాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారులి పాల్గొని మొదటగా అమ్మవారి విగ్రహానికి పూలమాల వేసి బతుకమ్మలకు జ్యోతి వెలిగించి అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ సంప్రదాయ ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ కళాశాలల మరియు పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నిరంతరం కృషి చేయాలి

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ..రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి.

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

(బుగ్గ కృష్ణమూర్తిశర్మ, సిరిసిల్ల ప్రజా తీర్పు) అక్టోబర్ 9



ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బీగితే సూచించారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన 100 రోజుల త్రివర్ణ పతాక కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతి విద్యా సంవత్సరంలో 100 రోజుల పాటు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే కార్యక్రమం అభినందనీయమని,ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించడంతో పాటు దేశం పట్ల గౌరవం, బాధ్యతను పెంచుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని గంజాయి, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించి మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలన్నారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, ఇతరులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ సోషల్ మీడియాని జాగ్రత్తగా వాడాలని,ముఖ్యంగా సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం ఎవరితో కూడా పంచుకోవద్దని సూచించారు.సోషల్ మీడియా ద్వారా నకిలీ అకౌంట్లు, ఫేక్ లింకులు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, గిఫ్ట్ ఆఫర్లు, లక్కీ డ్రా పేర్లతో మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ సాయి కిరణ్, కళశాల ప్రిన్సిపాల్ విజేయ్ రగునందన్ , కళశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో బాలికా విద్యా కార్యక్రమం

- సంప్రదాయబద్ధంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 09

కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బాలికా విద్యా కార్యక్రమంతో పాటు ముందస్తు బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల విద్య ప్రాముఖ్యత, మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి బోడ్ల గీతారాణి, శ్రీమతి అప్పిడి వకుల దేవి హాజరై ప్రసంగించారు. బాలికలు విద్యలో రాణిస్తూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యతోనే ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, ప్రతి బాలిక తన ప్రతిభను గుర్తించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థినులు సంప్రదాయబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. ప్రకృతిని ఆరాధించడం, మహిళల ఐక్యతను చాటడం, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం వంటి బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా తెలియజేశారు. బాలికల్లో విద్య పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, గట్టు శ్రీనివాస్, ఎలగందుల సత్యనారాయణ, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, బొడ్ల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, కొత్తూరు ముకుందం, కోట లక్ష్మారెడ్డి, డా. పోరండ్ల కిషన్, ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ వివరాలను పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ వెల్లడించారు.

సెంట్రల్ ఢిల్లీ లాక్‌డౌన్

ఢిల్లీలోని రెండు ప్రధాన రైల్వేస్టేషన్లకు రైళ్లు రద్దు.. 57 మెట్రో స్టేషన్లు మూత.. క్యాబ్ సర్వీసులపై ఆంక్షలు.. ఇంటర్నెట్ సేవలు నిలిపివేత.. దుకాణాలు మూత.. ఏకంగా 25 వేల మంది భద్రతా బలగాల మోహరింపు.. వంటి ఆంక్షలను చూస్తే, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) శనివారం ఢిల్లీలో చేపడుతున్న నిరసన పట్ల కేంద్రంలోని మోదీ సర్కార్ భయపడుతున్నట్టు కనిపిస్తున్నది. దేశ రాజధానిలో కేంద్రం విధించిన అసాధారణ ఆంక్షలు అప్రకటిత లాక్‌డౌన్‌ను తలపిస్తున్నది. గతంలో ఎన్నడూ లేని విధంగా యువజనులు చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు ఢిల్లీ ప్రభుత్వం భారీ సంఖ్యలో భద్రతా బలగాలను సేకరించడంపై రాజకీయ వర్గాల్లో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం, కేంద్రం చేస్తున్న ఏర్పాట్ల స్థాయిని చూసి, దేశ పౌరులతో ప్రభుత్వం యుద్ధం చేస్తున్నదా అని సీజేపీ నాయకులు ప్రశ్నిస్తుండగా శాంతిభద్రతల సంరక్షణకు ఈ చర్యలు అవసరమని ఢిల్లీ పోలీసులు చెబుతున్నారు.



పూల సోయగాలతో బతుకమ్మ సంబరాలు.. రష్మీధర్ తేజ కళాశాలలో ముందస్తు వేడుకలు ఘనం!

కోరుట్ల, అక్టోబర్ 9 (ప్రజాతీర్పు)

కోరుట్ల పట్టణంలోని రష్మీధర్ తేజ బి.ఎడ్, డి.ఎడ్ ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ఛాత్రోపాధ్యాయుల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత సంయుక్త మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పుడమి తల్లి గొప్పతనాన్ని కీర్తించే పండుగ బతుకమ్మ అని అన్నారు. తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి జరుపుకునే ఈ పండుగ ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతుందని వివరించారు.బతుకమ్మలో గౌరమ్మకు పసుపును ఉపయోగించడం వెనుక శాస్త్రీయ ప్రాధాన్యత కూడా ఉందని, పసుపులోని సూక్ష్మజీవ నిరోధక లక్షణాలు ఆరోగ్య పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. సంప్రదాయాల వెనుక ప్రకృతి పరిరక్షణ, విజ్ఞాన శాస్త్ర విశేషాలు దాగి ఉన్నాయని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు అబ్దుల్ అజీజ్, నటరాజ్, తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, హాజీయ మరియంతో పాటు ఛాత్రోపాధ్యాయులు భావన, శ్రీహిత, సరిత, రష్మీత, రేణుక, నికిత, మౌనిక, రోజా, భారతసేన, విష్ణుశ్వరి, మమత, మంగ, శైలజ, దీప్తి, దివ్య, విశాల, వసంత, గౌతమి, అశ్విత, వనిత, శ్వేత, కనక, రమ్య, వైష్ణవి, శ్రీలత, లోకిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ...

- తెలంగాణ ఆడపడుచు బతుకమ్మ...
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం. సత్యనారాయణ చారి...

కురవి అక్టోబర్ 09(ప్రజా తీర్పు విలేఖరి)

కురవి మండలం మోదుగులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో దసరా సెలవులు కావడంతో శుక్రవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ చారి మాట్లాడుతూ.. తెలంగాణ ఉనికిని,అస్తిత్వాన్ని సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగని బతుకమ్మ అంటే బతకడం అని తెలిపారు.తెలంగాణ ఆడపడుచు గా పిలువబడే బతుకమ్మను బతుకమ్మ పండుగ గా చేస్తారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు శ్రీరాములు,లత, ఇందిర, సలీం, దీపిక, వీరన్న, రజిత,భాగ్యలక్ష్మి, టి.రమేష్,బలాస్టి.రమేష్, వెంకన్న, లక్ష్మ, అనితరాణి, జహేదబేగం,బేబి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా, జవాబుదారితనంతో అమలు చేయాలి

- రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 9



ప్రజలకు, ప్రభుత్వ పాలనకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించడంతో పాటు, ప్రభుత్వ శాఖలలో జవాబుదారితనాన్ని పెంపొందించేలా సమాచార హక్కు చట్టం--2005ను పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలు--2026ను పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సుభాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డి.జి.పి. సి.వి. ఆనంద్, పి.సి.సి.ఎఫ్. వినయ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బెనహర్ మహేష్ దత్, రాష్ట్ర సమాచార కమిషన్ ముఖ్య కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి లతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని అన్ని జిల్లాల సమీకృత కలెక్టరేట్‌లలోని సమావేశ మందిరాల నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలకు సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల పనితీరులో జవాబుదారితనం పెరుగుతాయని తెలిపారు. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులు, పౌర సమాజంపై ఉందని తెలిపారు. చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ, నిర్ణీత గడువులోగా దరఖాస్తులకు సమాధానాలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా స్థాయిలోనూ సమాచార హక్కు చట్టంపై అవగాహనను పెంపొందిస్తూ, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం సమాచార హక్కు చట్టం--2005ను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అమలు చేస్తూ ప్రజలకు చట్టబద్ధంగా అందించవలసిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖలలో సమాచార నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం, చట్టం పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర సమాచార కమిషన్ అందిస్తున్న సేవలు, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించిన అంశాలను వివరించే 'సమాచార దర్పణం' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీళ్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి, బీఆర్ఎస్ లకు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు

- ప్రజల బాగోగులు మరిచి ఉనికి కోసం డ్రామాలు
- అనంతుల రమేష్ జిల్లా అధికారప్రతినిధి

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 09)



పదేళ్లు అధికారంలో ఉండి అడ్డగోలు అవినీతికి పాల్పడి ప్రతిపక్ష పాత్ర నిర్వహించకుండా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్, నగర మేయర్ పీఠము కైవసం చేసుకుని ఎనిమిది నెలలు గడుస్తున్న అభివృద్ధి పట్టని బిజెపి పార్టీల వైఖరితో నగర ప్రజలు అసహ్యించుకుంటున్నారని రానున్న రోజుల్లో ఆ రెండు పార్టీలకు ప్రజల చేతిలో చిత్కారం తప్పదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అనంతుల రమేష్ హెచ్చరించారు. శుక్రవారం తీగలగుట్టపల్లి 3 వడివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఎల్ నీనోతో వర్షా బావ పరిస్థితుల వలన నీటి ఎద్దడి, కరువు పరిస్థితులు, కరెంటు కోతలు తదితర సమస్యలతో ప్రజలు ఉంటే బాధ్యతాయుతమైన ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇస్తూ ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి అధికారకాంక్షతో నిత్యం రాజకీయం చేయడం రెండు పార్టీలకు చెల్లిందని విమర్శించారు. 8 నెలల క్రితం కార్పొరేషన్ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి వైఖరిని నగర ప్రజలు కొద్దిరోజుల్లోనే గమనించారని రెండు పార్టీల నేతల చీకటి ఒప్పందాలు పదవుల పంపకాలు తెలియనవి కాదని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తమ ఉనికి కోసం ఆడే డ్రామాలకు ఇకనైనా తెరదించాలని డిమాండ్ చేశారు. డంపు యార్డుతో నగర ప్రజలు అనేక అవస్థలు పాలవుతున్నారని , రైల్వే ఓవర్ బ్రిడ్జి నత్తనడక పనుల వలన నాలుగేళ్లుగా ప్రజలు నరకయాతనపడుతున్నారని ఎల్ నీనో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి తీవ్ర నీటి ఎద్దడి మొదలైందని ఇలాంటి ఎన్నో సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే బిజెపి నిత్యం రాజకీయ రగడతో అనవసర అల్లర్లకు ఆజ్యం పోయడం సిగ్గుచేటని అన్నారు. పట్టణంలో అభివృద్ధికి సహకరించకుండా బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీ విమర్శలు చేసుకోవడం అభివృద్ధిని విస్మరించడం నగర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇకనైనా బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న కరీంనగర్ పట్టణాన్ని అశాంతికి నిలయంగా మారుస్తున్న తీరును ప్రజలు పసిగట్టి రెండు పార్టీలను నిలదీయాలని కోరారు.బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీలుగా బిఆర్ఎస్ బిజెపిలు ప్రభుత్వానికి తగు సూచనలు సలహాలు చేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాల్సింది పోయిరానున్న ఎన్నికల్లో ఎలా లబ్ధి పొందాలని, ప్రజల దృష్టిని ఎలా మళ్లించాలని ధ్యస తప్ప మరోటి లేదని అన్నారు. పథకం ప్రకారమే మేయర్ పీఠం బిజెపికి కట్టబెట్టిన బిఆర్ఎస్ పార్టీ బిజెపిని విమర్శించడం, బిఆర్ఎస్ అండతోని నగరపాలక సంస్థపై జెండా ఎగురవేసిన బిజెపి 8 నెలలుగా చేసింది శూన్యమని స్పష్టం చేశారు..మూల క్రిష్ణారెడ్డి,కూన దామోదర్, మెతుకు కాంతయ్య లు పాల్గొన్నారు

బండి సంజయ్ భవానీ దీక్ష

- మహాశక్తి ఆలయంలో మాలాధారణ
- 11 రోజులపాటు దీక్షలో కేంద్ర మంత్రి

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 09)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్ష చేపట్టారు. శుక్రవారం ఉదయం కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ గావించి ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారి దీక్ష చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు నుండి 11 రోజుల పాటు బండి సంజయ్ దీక్షలో కొనసాగనున్నారు. ఈ 11 రోజులు పూర్తిగా ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తరించనున్నారు. వివిధ సమస్యల నిమిత్తం కేంద్ర మంత్రిని కలిసేందుకు వచ్చే వారందరినీ ఆలయ ఆవరణలోనే కలుసుకుంటారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక టెంట్ ఏర్పాటు చేశారు. మరోవైపు దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మహాశక్తి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పరిసరాలన్నింటినీ దీప కాంతులతో నింపేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక నిర్వహించనున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 11 నుండి మహాశక్తి అమ్మవారు రోజుకో పూజ అందుకోనున్నారు. భారీ ఏర్పాట్ల నేపత్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివిధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని "మహాశక్తి అమ్మవారి ఆలయం"వైపే పడుతున్నాయి. ఈరోజు శుక్రవారం కావడంతో భవానీ దీక్షాధారులు, భక్తులతో శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయం సందడిగా మారింది. దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో మనస్ఫూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌకర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరులకు భోజన, పూజా వసతులను కల్పించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేయనున్నారు. భవానీ మాలాధారులుసహా అమ్మవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ప్రతిరోజు 5 నుండి 10 వేల మంది భక్తులకు భోజన, అల్పాహారాలను అందజేసేలా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. 16 ఏళ్ల క్రితం శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్టించారు. తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు కొద్ది మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలను ధరించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య వేలల్లో ఉంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష... మండల దీక్ష... నవరాత్రి దీక్ష... ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే... "అమ్మవారి ఆశీస్సులు పొందాలి... అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి." అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.

పట్టభద్రుల ఓటర్ నమోదు వేగవంతం చేయాలి

నర్సంపేట అక్టోబర్ 9 ప్రజా తీర్పు ప్రతినిధి



నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నాడు నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ, పట్టబద్రుల ఓటర్ నమోదు సన్నాక సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఎమ్మెల్సీ నర్సంపేట కాంగ్రెస్ కోఆర్డినేటర్ పబ్బతి సతీష్ రెడ్డి , ప్రవేట్ ఉపాధ్యాయ అధ్యక్షుడు మెట్టు రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేసి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ, పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి మద్దతును ప్రకటించి గెలుపుకు సహకరించాలని ప్రవేట్ ఉపాధ్యాయులు సంఘ బాధ్యులను కోరారు..



చేగువేరా జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నేతలు యుగంధర్, శ్రీనివాస్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 09)

ప్రజల హక్కులు , సామాజిక సమానత్వం కోసం పోరాడిన విప్లవ యోధుడు చేగువేరా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నివాళులర్పించారు. ఈ సందర్భంగాఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నునావత్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ చేగువేరా జీవితం, పోరాటం ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది యువతకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలు అందేలా యువత ముందుండి పోరాడాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, సామాజిక న్యాయం సాధించడమే, యువజన విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయడమే చేగువేరాకు అందించే నిజమైన నివాళి అని యుగేందర్, శ్రీనివాస్ నాయక్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ చంచల మురళి, కసిరెడ్డి సందీప్ రెడ్డి, జువ్వాజి తిరుపతి నాయకులు అజయ్, శ్రావణ్, అభి, సన్నీ,సాయి గణేష్, అరవింద్ పాల్గొన్నారు.



బెల్లంపల్లి 13 వార్డు లో సుద్దాల కనకయ్య మృతి

శ్రద్ధాంజలి ఘటించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రేణుకుంట్ల ప్రవీణ్

(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 09

బెల్లంపల్లి పట్టణంలోని గాంధీ నగర్ 13వ వార్డు గేటు ఏరియా కు చెందిన సుద్దాల కనకయ్య గారు స్వర్గస్తులవ్వగా వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాల, వారి కుటుంబానికి భగవంతుడు. మనో ధైర్యన్ని ఇవ్వాలని ప్రార్థించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల ప్రవీణ్ వార్డు కౌన్సిలర్ దొంగల రాజ్ కుమార్ , ఏలూరి వెంకటేష్ , వేణు బస్తీ వాసులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 09

బెల్లంపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు. విద్యార్థినులకు విజయదశమి, సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) లో ఎన్ఎస్యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో కూడా పాల్గొని విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు.అదే విధంగా కళాశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు , మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రత్నం సుకుమారి , వైస్ చైర్మన్ రవి, అధ్యాపకులు, విద్యార్థులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు ఆదర్శ వర్ధన్ , ఎన్ఎస్యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సన్‌షైన్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

జుక్కల్ అక్టోబర్ 9(ప్రజా తీర్పు)

జుక్కల్ మండలం హంగర్గ గ్రామంలోని సన్‌షైన్ స్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను సేకరించి అందమైన బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టూ ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్ పటేల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజించడం ద్వారా ప్రకృతి పట్ల మనకున్న గౌరవం, అనుబంధం వెల్లడవుతాయని తెలిపారు. భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకు విశిష్టమైన స్థానం ఉందని, విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని సూచించారు. అనంతరం బతుకమ్మలను సమీప చెరువులో నిమజ్జనం చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ టి పి సి సి,, మంత్రిని కలిసిన గిరిధర్ రెడ్డి

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ , ప్రజా తీర్పు, ఎల్లారెడ్డిపేట) అక్టోబర్ 9



ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ పార్టీకి కట్టుబడి ఉంటూ ప్రతి ఎన్నికల్లో పార్టీ కోసం పని చేశానని తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ ఎల్లారెడ్డి పేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత వంగ గిరిధర్ రెడ్డిపార్టీ అధిష్టానాన్ని కలసి వినతి పత్రం అందించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని కోరుతూ .. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బిసి మరియు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ 1997 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ క్రియాశీలక రాజకీయాల్లో పనిచేశానని పార్టీ అధికారంలో లేకున్నప్పటికీ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన తనకు ఈసారి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి గుర్తింపు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మద్దుల పద్మా రెడ్డి నందు తదితరులు ఉన్నారు.

బస్సు కోసం వినతి ....

ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామం నుండి హైదరాబాద్ కు అదే విధంగా ముస్తాబాద్ కు బండలింగంపల్లి మీదుగా సిరిసిల్ల డిపో బస్సు నడపాలని అదేవిధంగా నారాయణపూర్ నుండి బండలింగంపల్లి వెళ్లే రహదారి నిర్మాణ పనులు చేయించాలను కోరుతూ బీసీ సంక్షేమ శాఖ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు బండ లింగంపల్లి కాంగ్రెస్ నాయకులు మార్పు సంజీవరెడ్డి వినతిపత్రం అందజేశారు. ఇట్టి సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు సంజీవరెడ్డి పేర్కొన్నారు.

జగిత్యాల అభివృద్ధిని చూడలేక... ఆరోపణలు

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 9.



జగిత్యాల అభివృద్ధిని చూసి ఓర్వలేకే డివిజన్ నాయకులు తప్పుదు వార్తలు ప్రచారం చేస్తున్నారని, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రెడ్డి శ్రీనివాస్ 'వైస్ మేయర్' ప్రచారం పెట్టింది నిజమే నంటూ స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర జగిత్యాల అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ వివాదంపై స్పందిస్తూ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అభివృద్ధికి నిధుల మంజూరుకై ప్రెస్ నివేదిక వేసి, దానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యాలయంలో సంతకాలు చేస్తున్నారని, అయితే రూ.500ల కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళిక రూపొందిస్తే, కేవలం రూ.20 కోట్ల పనులు మాత్రమే అవుతున్నాయని, అసలు నిధుల పంపిణీ కాలేదని అన్నారు. ఈ కాలం దయనీయంగా మారడంతో మాజీ ఎంపీ కవిత సహకారంతో కబుర్లు చెప్తున్నారని, డివిజన్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కవిత అభివృద్ధిపై సవాలు విసురుతున్నారని, నిజంగా ఎమ్మెల్సీ కేటీఆర్ వచ్చి ఇక్కడ సవాలు స్వీకరిస్తే జగిత్యాల రూపురేఖలు మారిపోతాయని అన్నారు. జగిత్యాల మున్సిపాలిటీకి అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం నుండి కాంగ్రెస్ పాలకవర్గానికి విడుదలైన రూ.8 కోట్ల నుండి ప్రస్తుతం పనులకు సరిపోక రూ.40 కోట్లు దాటే పరిస్థితి ఉందని తెలిపారు. కట్నాల ప్రసాద్‌పై దౌర్జన్యంతో జగిత్యాలలో తీవ్రమైన వివాదం శోధించిందని, శరణార్థులకి నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీ స్థలాన్ని కేటాయించారని విమర్శించారు. తెలంగాణ మున్సిపల్ చైర్మన్ శరణ్య, రూ.200 కోట్లతో అందుబాటులో ఉంచేందుకు ఐలాండ్ ప్రాజెక్ట్, కెపాసిటీ కలెక్టరేట్ భవన నిర్మాణాలను వేగంగా పూర్తిచేస్తున్నామని, భవనాలను ప్రాజెక్టు కోసం 827 ఎకరాల ప్రభుత్వ భూమి సేకరించడం జరిగిందని తెలిపారు. జగిత్యాల శ్మశాన వాటికపై మున్సిపాలిటీ డివిజన్ కేటాయించిన భూమిని ఇతర అవసరాలకు కేటాయించకుండా చూడాలని, స్థానిక శాసన సభ్యులు శ్రద్ధ వహించాలన్నారు. శ్మశాన వాటిక కార్యకలాపాలకు వర్తించేలా ఈ నిధుల వినియోగం ఉండాలని, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంటే కట్నాల దేవేందర్‌పై బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ గండ్ర రూపా శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అడువాల లక్ష్మణ్, గడ్డం నారాయణరెడ్డి, బండ హరీష్, కో-ఆప్షన్ సభ్యులు నల్ల కపిల్, మిర్చి రవి, బిఆర్ఎస్ నాయకులు దుమాల రాజ్ కుమార్, శ్రావణ్, కౌన్సిలర్ సుధాకర్, సురేశ్, స్వప్న రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండ రాజేష్, ఫ్లోర్ లీడర్ తొట్టం గంగాధర్, మున్సిపల్ వర్కింగ్ వైస్ ఛైర్మన్, అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆలస్యంగా వచ్చినా పరీక్ష రాయనివ్వాలి

పరీక్షా కేంద్రాలకు ఆలస్యంగా వచ్చే అభ్యర్థులను కూడా ప్రవేశ పరీక్షలు రాసేందుకు అనుమతించాలని, ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశం కోరే అభ్యర్థులకు ఊరట కల్పించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) సంస్కరణలపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేసింది. అయితే పరీక్షా కేంద్రాలకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను మిగిలిన సమాయానికి మాత్రమే పరీక్షరాసేందుకు అనుమతించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు సమయం ఇవ్వకూడదని పేర్కొంది. అభ్యర్థి పరీక్షా కేంద్రానికి చేరుకునేందుకు కొన్ని వాస్తవమైన, సహేతుకమైన కారణాలు ఉండవచ్చని ప్యానల్ పేర్కొంది. ఇలాంటి అభ్యర్థులు తమ ఆలస్యపు రాకను నమోదు చేస్తూ, ఒక హామీపత్రంపై సంతకం చేసిన తర్వాతే వారిని పరీక్షా హాలులోకి అనుమతించే యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని సిఫార్సు చేసింది.

ఆరడుగుల బతుకమ్మతో అలరించిన గీతాంజలి పాఠశాల

నర్సంపేట అక్టోబర్ 9 ప్రజా తీర్పు ప్రతినిధి కృష్ణ

గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రీ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్వతీదేవిని (గౌరమ్మను) భర్త ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కుటుంబంలో సుఖశాంతులు కలగాలని కోరుకుంటూ ఆడపడుచులు నవరాత్రులు తొమ్మిది అమ్మవారి రూపాలను పూజిస్తారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకు అమ్మ అని అర్థమని ప్రకృతి అందించిన పంటలు, సంపదలకు కృతజ్ఞతగా స్త్రీ శక్తిని మరియు తెలంగాణ సాంస్కృతిక ఆత్మకు ప్రతీకగా ఈ పండుగ జరుపుకుంటారని, అలాంటి పండుగను ముందస్తుగా జరుపుకోవడం ఆనందదాయకమని తెలియజేసారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే ప్రకృతి ఆరాధన పండుగ అని వర్షాకాలం ముగిసిన తరువాత తంగేడు గునుగు వంటి రకరకాల పువ్వులను సేకరించి గౌరీదేవి రూపంలో అమర్చి పూజిస్తారు ఇందులో సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వైద్యం కూడా ఉంది. చెరువులను పువ్వులు మరియు ఆకులతో శుద్ధిచేసి నీటిని కలుషితం కాకుండా చేస్తారని, ఇది మన పూర్వం నుండి



వస్తున్న ఆరోగ్య రహస్యమని అందుకే మన చారిత్రక పండుగలను వాటి ఆచరణను విద్యార్థులకు తెలియజెప్పడం ద్వారా పండుగలు భవిష్యత్ తరాల వారికి తెలిపేందుకు అవకాశం కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరడుగుల రూపంలో గీతాంజలి పాఠశాల అధ్యాయిని బృందం తయారుచేసిన బతుకమ్మ చుట్టూ ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమం తరువాత మాట్లాడిన తల్లిదండ్రులు గీతాంజలి పాఠశాల వారు సామాజిక కార్యక్రమాలతో పాటు మన పండుగలను కూడా ఎంతో వైభవంగా జరపడం ఆనందదాయకమని మరియు పిల్లలలో ఐకమత్యాన్ని పెంపొందించుటకు మన ఆచార వ్యవహారాలు తెలిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ తన ప్రత్యేకతను చాటుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

అటవీశాఖలో రూ.10 వేల లంచం దందా!

- పేద రైతుల బోరు బండ్లే టార్గెట్
- సిసిఎస్ కి కాంగ్రెస్ నేత లక్ష్మణ్ నాయక్ సంచలన ఫిర్యాదు

నర్సంపేట రూరల్,అక్టోబర్ 09, ప్రజా తీర్పు ప్రతినిధి:



నర్సంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలో అటవీశాఖ అధికారుల అవినీతి అరాచకాలు హద్దులు దాటాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్న పేద గిరిజన రైతుల నుంచి బోర్లు వేసుకోవడానికి ఒక్కో బోరుకు రూ. 10,000 చొప్పున లంచం వసూలు చేస్తున్నారని కాంగ్రెస్ నేత బానోతు లక్ష్మణ్ నాయక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన భద్రాద్రి కొత్తగూడెం సీసీఎఫ్ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఎల్‌నినో దెబ్బకు ఎండిన పంటలు -- అధికారుల పర్మిషన్

నర్సంపేట డివిజన్ పరిధిలోని గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు ఉన్నాయని, వారు గత 40 ఏళ్లుగా ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నారని లక్ష్మణ్ నాయక్ తెలిపారు. అయితే ఈ ఏడు ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు పడక రైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయి. రైతుల అభ్యర్థన మేరకు పంటలను కాపాడుకోవడానికి బోర్లు వేసుకునేందుకు అక్టోబర్ 4, 5 తేదీల్లో జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం సి సి ఎఫ్ మరియు వరంగల్ డి ఎఫ్ ఓ లు ప్రత్యేక అనుమతులు మంజూరు చేశారు.

లంచం ఇస్తేనే పర్మిషన్.. లేకుంటే కేసులు!

??ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఉన్నప్పటికీ, నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నరేష్, ఇటుకలపల్లి సెక్షన్ ఆఫీసర్ రవి, అసరవెల్లి సెక్షన్ ఆఫీసర్ --- ఈ ముగ్గురూ కలిసి వ్యాపారం మొదలుపెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రైతుల వద్ద దందా:

ఒక్కో బోరు వేయడానికి రూ. 10,000 లంచం డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకపోతే బోరు బండ్లపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు.

??సిండికేట్ వ్యవహారం: ఆఫీస్ బాయ్ జగారావుతో కలిసి పద్మారావు అనే సెక్షన్ ఆఫీసర్ ప్రైవేట్‌గా లీజుకు తెచ్చిన బోరు బండికి మాత్రమే అనుమతులు ఇస్తూ దందా నడిపిస్తున్నారని ఆరోపించారు. రైతులు వేరే బోరు బండ్లను తెచ్చుకుంటే వాటిని సీజ్ చేసి భారీగా ఫైన్లు వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని వివరించారు.

ప్రశ్నిస్తే కులం పేరుతో దూషణలు.. జైలుకు పంపిన ఎఫ్ ఆర్ వో

??ఈ అక్రమాలపై ప్రశ్నించినందుకు తనపై రేంజ్ ఆఫీసర్ నరేష్ కక్షసాధింపు చర్యలకు దిగారని లక్ష్మణ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 30న తాను, తన తమ్ముడు బానోతు రాముతో కలిసి నర్సంపేట ఫారెస్ట్ ఆఫీస్‌కు వెళ్లగా.. ఎఫ్ఆర్ఓనరేష్ "మీరెవరు అడగడానికి?" అని తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారని, కులం పేరుతో నిందించి గెంటేసారని పేర్కొన్నారు. అంతేకాకుండా, తమపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు కూడా పంపించారని కన్నీటిపర్యంతమయ్యారు.

కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

??గిరిజన రైతుల పొట్టగొడుతూ లంచాల దందాకు తెరలేపిన ఆ ముగ్గురు అటవీశాఖ అధికారులపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించి, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిసిఎఫ్ అధికారిని లక్ష్మణ్ నాయక్ కోరారు. ??మీకోసం మరికొన్ని ఆకర్షణీయమైన హెడ్ లైన్స్ ??నర్సంపేట ఫారెస్ట్ ఆఫీస్ 'లంచాల నిలయం'.. బోరుకు రూ.10 వేలు నొక్కేస్తున్న అధికారులు! ??గిరిజన రైతులపై ఫారెస్ట్ ఆఫీసర్ల ప్రతాపం: లంచం ఇస్తేనే బోరు లేదంటే సీజ్ ??నర్సంపేటలో అటవీశాఖ అధికారుల వర్సెస్ రైతులు: లంచాల దందాపై సి సి ఎఫ్ కి ఫిర్యాదు చేశారు.



చలపర్తి గ్రామంలో ఘనంగా టైలరింగ్ సర్టిఫికెట్ల పంపిణీ

నర్సంపేట రూరల్, అక్టోబర్ 09, ప్రజా తీర్పు ప్రతినిధి:

చలపర్తి గ్రామంలో యువ పరివర్తన సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంతో పాటు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ యువ పరివర్తన వారు 30 రోజులలో ఎలా శిక్షణ ఇస్తారో అనే అనుకున్న కానీ చాలా బాగా శిక్షణ ఇచ్చినందుకు యువ పరివర్తన నర్సంపేట సంస్థ కు ధన్యవాదాలు తెలిపారు. మహిళా సంఘం సీఏ గౌతమి మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వడం చాల అభినందనీయం అన్నారు.యువ పరివర్తన నర్సంపేట మేనేజర్ సతీష్ అద్ద మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, టైలరింగ్ వంటి వృత్తి నైపుణ్యాలను వినియోగించుకొని కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. అనంతరం బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే యువ పరివర్తన సంస్థ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ ప్రియాంక,మహేష్, పాల్గొనారు.



విజ్ డమ్ ప్రీస్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

నర్సంపేట రూరల్,అక్టోబర్ 09, ప్రజా తీర్పు ప్రతినిధి:

చిన్నారుల ఆటపాటలు, చక్కని వేషధారణ, బతుకమ్మ ఆటపాటలతో విజ్ డమ్ ప్రీ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు ముం దస్తుగానే ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల యాజమాన్యం మన సంస్కృతి సంప్రదాయాలను చిన్నారులకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తాన తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతీయ సంస్కృతి అమోఘమని, నిర్వచనీయమని, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనికోసం చిన్నారులకు మన పండుగల ప్రాశస్త్యాన్ని తెలియజేయాలని, తద్వారా వారిలో భక్తి భావాలు పెంపొందుతాయని, మనందరిదీ ఒకే జాతి, అది భరత జాతి అని చాటి చెప్పాలని పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు బాల్య దశ నుండే తమ తల్లిదండ్రుల పట్ల, పెద్దల పట్ల మర్యాదలను కలిగి ఉండేలా చూడాలని, మన మాతృభూమి అయిన భారత దేశం పట్ల ప్రేమతో, బాధ్యతగా ఉండాలని కరస్పాండెంట్ జహంగీర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హారిక, శ్రీలత, భద్రయ్య, ఉపాధ్యాయులు సరితారాణి, దివ్య, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, రవళి, సుజాత, రజనీకుమారి, కళ్యాణి లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విజ్ డమ్ ప్రీస్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

నర్సంపేట రూరల్,అక్టోబర్ 09, ప్రజా తీర్పు ప్రతినిధి:

చిన్నారుల ఆటపాటలు, చక్కని వేషధారణ, బతుకమ్మ ఆటపాటలతో విజ్ డమ్ ప్రీ స్కూల్ లో బతుకమ్మ వేడుకలు ముం దస్తుగానే ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల యాజమాన్యం మన సంస్కృతి సంప్రదాయాలను చిన్నారులకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తాన తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతీయ సంస్కృతి అమోఘమని, నిర్వచనీయమని, మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనికోసం చిన్నారులకు మన పండుగల ప్రాశస్త్యాన్ని తెలియజేయాలని, తద్వారా వారిలో భక్తి భావాలు పెంపొందుతాయని, మనందరిదీ ఒకే జాతి, అది భరత జాతి అని చాటి చెప్పాలని పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు బాల్య దశ నుండే తమ తల్లిదండ్రుల పట్ల, పెద్దల పట్ల గౌరవ మర్యాదలను కలిగి ఉండేలా చూడాలని, మన మాతృభూమి అయిన భారత దేశం పట్ల ప్రేమతో, బాధ్యతగా ఉండాలని కరస్పాండెంట్ జహంగీర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హారిక, శ్రీలత, భద్రయ్య, ఉపాధ్యాయులు సరితారాణి, దివ్య, మాధవి, రాధిక, అఖిల, స్వాతి, సౌజన్య, రవళి, సుజాత, రజనీకుమారి, కళ్యాణి లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పత్తి రైతులకు రాయితీపై ఇన్‌పుట్స్ పంపిణీ

- కపాస్ కాంతి పథకం కింద రైతులకు మొపిక్వాట్ క్లోరైడ్, పురుగుమందుల పంపిణీ

(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజా తీర్పు--తాండూర్ మండలం రిపోర్టర్)

తాండూర్: జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ (ఎన్ ఎఫ్ ఎస్ ఎన్ ఎం) పరిధిలోని పత్తి ఉత్పాదకత మిషన్ (కపాస్ కాంతి) పథకం కింద తాండూర్ మండల వ్యవసాయ కార్యాలయంలో రైతులకు రాయితీపై ఇన్‌పుట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో అధిక సాంద్రత పత్తి సాగు (హెచ్ పి ఎస్), క్లోజర్ స్పేసింగ్ పద్ధతుల్లో సాగు చేస్తున్న రైతులకు ఇప్పటికే 755 ఎకరాలకు 100 శాతం రాయితీపై పత్తి విత్తన ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఆయా పత్తి ప్యాకెట్లు పొందిన రైతులకు పంటలో వినియోగించేందుకు మొపిక్వాట్ క్లోరైడ్ (చమత్కార్), ఇతర రసాయనిక పురుగుమందులను రాయితీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పత్తి సాగులో ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ ఉత్పాదకత పెంచుకోవాలని అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ ఆకుల వెంకటేష్, కిష్టంపేట సర్పంచ్ సార్ల తిరుపతి, మాదారం--3 ఇంక్లైన్ సర్పంచ్ చందనాల రవికుమార్, నర్సాపూర్ సర్పంచ్ మాడవి ప్రభాత్‌రావు, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, ఏఎంసీ డైరెక్టర్లు, సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రాజానరేందర్, మండల వ్యవసాయ అధికారి కె. సుష్మ, ఏఈఓలు వెంకటేష్, రాకేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి కొప్పుల పరామర్శ

(ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) అక్టోబర్ 09:

ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కొప్పుల రాజశేఖర్ ఇటీవలే వినాయక మండపం వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెందగా, శుక్రవారం మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిజెపి ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు రావు హన్మంతరావు తండ్రి నారాయణరావు అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు పడిదం వెంకటేష్, గాదం భాస్కర్, గాజుల మల్లేశం, మారం జగన్ మోహన్ రెడ్డి, పడిదం నారాయణ, మేరుగు జానీ, గంగాదరి రాజేశం, కోడి గంగయ్య, గాజుల వెంకటేష్, బిజెపి నాయకులు కొమ్ము రాంబాబు తదితరులున్నారు.

తమిళనాడులోనూ ఇదే కథ!.. స్టాలిన్‌కు సర్ షాక్!

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో చర్చ జరుగుతున్నది. 'సర్'లో భారీగా ఓట్లు తొలగించడం వల్లే తమ పార్టీలు ఓడిపోయాయని అటు తమిళనాడు మాజీ సీఎం ఎంకే స్టాలిన్, ఇటు బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ ఆరోపించడం రాజకీయవర్గాల్లో సంచలనంగా మారింది. ముఖ్యంగా తమిళనాడులో చేపట్టిన 'సర్'లో భారీగా ఓట్ల తొలగింపు జరిగిన చోట్ల డీఎంకే స్థానాలు తగ్గుతూ.. ఇదే సమయంలో సీఎం విజయ్ పార్టీ 'టీవీకే'కు అంతకంతకూ సీట్లు పెరుగడం అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నది. ఈ మేరకు జాతీయ పత్రిక 'బిజినెస్‌లైన్' ఓ కథనాన్ని ప్రచురించింది.

'సర్'తో రికార్డ్ పోలింగ్

తమిళనాడులో ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 85.1 శాతం ఓటింగ్ నమోదైంది. 2021 ఎన్నికల్లో నమోదైన 73.6 శాతం ఓటింగ్‌తో పోలిస్తే ఇది ఎంతో ఎక్కువ. దీనికి ప్రధాన కారణం 2025 చివరిలో ఆ రాష్ట్రంలో ఈసీ చేపట్టిన 'సర్' ప్రక్రియేనని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. మరణించినవారు, నకిలీలు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారితో కలిపి తమిళనాడు 'సర్' ప్రక్రియలో సుమారు 97.3 లక్షల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురయ్యాయని, దీంతో ఓటర్ల సంఖ్య 6.7 కోట్ల నుంచి 5.73 కోట్లకు తగ్గినట్టు గుర్తుచేస్తున్నారు. ఓటర్ల సంఖ్య తగ్గడంతో సహజంగానే ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది.

పూర్వ విద్యార్థి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన గురువులు

- గురు--శిష్యుల అనుబంధానికి నిదర్శనం.. ఓరుగంటి స్టాలిన్ -- ప్రియా హర్షిని వివాహ వేడుక.

నర్సంపేట అక్టోబర్ 9 ప్రజా తీర్పు న్యూస్ ప్రతి నిధి):



నర్సంపేట: స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సంగెపు కుమారస్వామి ఆదేశానుసారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (ఏ+బాఐ=జుఎ) బాయ్స్ జూనియర్ కళాశాల, నర్సంపేటకు చెందిన గురువులు. నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ఓరుగంటి స్టాలిన్- ప్రియా హర్షిణి వివాహ వేడుకలో గురువులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి దశలో విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ముందుకు సాగేందుకు మార్గనిర్దేశం చేసిన గురువులు తమ వివాహ వేడుకకు రావడంతో స్టాలిన్ ఆనందం వ్యక్తం చేశారు. నూతన దంపతులు పరస్పర ప్రేమాభిమానాలతో, సుఖసంతోషాలతో జీవితాన్ని కొనసాగించాలని గురువులు ఆకాంక్షించారు. పాఠశాల, కళాశాల విద్య పూర్తయి సంవత్సరాలు గడిచినా గురువులు--విద్యార్థుల మధ్య ఉండే అనుబంధం ఎప్పటికీ చెరిగిపోదని ఈ సందర్భం చాటిచెప్పింది. విద్యార్థుల విజయాల్లో, జీవితంలోని ముఖ్యమైన ఘట్టాల్లో భాగస్వాములవుతూ వారిని ఆశీర్వదించడం గురువుల ఆత్మీయతకు నిదర్శనంగా నిలిచింది. గురువు--శిష్యుల అనుబంధం చిరకాలం.. నూతన దంపతులకు శుభాశీస్సులు!

సిద్దిపేట నుండి సిరిసిల్ల వరకు రైల్వే లైన్ పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలి

జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట అక్టోబర్ 09 ప్రజా తీర్పు



శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రైల్వే ప్రాజెక్టు ముఖ్య అధికారులు, రెవెన్యూ, అర్ అండ్ బి, పి ఆర్ అధికారులతో సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఎన్. నవ్య శ్రీ (ఐఆర్ ఎస్ ఈ) తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారుజిల్లాలో చిన్నకోడూరు, నారాయణరావుపేట మండలాల్లో రైల్వే లైన్ నిర్మాణంలో పెండింగ్ లో సమస్యలు, బ్రిడ్జి నిర్మించే ప్రాంతాల్లో భూ సేకరణ వివరాలు గూర్చి రైల్వే అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... చిన్నకోడూరు మండలంలో చిన్నకోడూరు మాచాపూర్, గంగాపూర్ విఠలాపూర్, నారాయణరావు పేట మండలం లో గుర్రాలగొంది, జక్కాపూర్ గ్రామాల్లో పెండింగ్ సమస్యల గూర్చి అధికారులతో క్షుప్తంగా చర్చించారు. పెండింగ్ లో ఉన్న ప్రాంతాలను రైల్వే, రెవెన్యూ, అర్ అండ్ బి, పిఆర్, అందరూ కలిసి పర్యవేక్షణ చేసి, బ్రిడ్జి నిర్మాణం చేపట్టే దగ్గర డైవర్షన్ బీటీ రోడ్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను, భూ సేకరణ పెండింగ్ తదితర పూర్తి సమాచారాన్ని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రైల్వే పనుల వల్ల పక్కన రైతులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చెయ్యాలని, బ్రిడ్జి నిర్మాణాలు వేగంగా పూర్తి చెయ్యాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే పనులు అయ్యేంతవరకు స్థానిక శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ సదానందం, రైల్వేస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మూర్తి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు మెరుగైన వైద్యం

(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) అక్టోబర్ 09

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు చిన్నారుల్లో పోషకాహార లోపం, పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలను తొలిదశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఏరియా ఆసుపత్రి ఆవరణలో 9వ పోషణ మాసం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామూహిక సీమంతాలు, అన్న ప్రాసనలు నిర్వహించారు. ఆసుపత్రిలో బేరా యంత్రాన్ని ప్రారంభించారు. డీ ఈ ఐ సీ కేంద్రంలో దాదాపు 18 మంది పిల్లలు ఫిజియోథెరపీ ద్వారా శారీరక ఇబ్బందులు దూరమై ఇప్పుడు నడుస్తున్నారని పలువురు తల్లితండ్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది...

బ్యాంక్ కాలనీ - రాఘవేంద్ర నగర్ కాలనీ బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షిస్తున్న

(వినోద్, ప్రజా తీర్పు, ఎం ఎం సి ప్రతినిధి) అక్టోబర్ 09



బీరప్ప గడ్డ డివిజన్లోని బ్యాంక్ కాలనీ నుండి రాఘవేంద్ర నగర్ కాలనీ వైపు సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ పనులను ఎం ఎం సి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మరియు కాంట్రాక్టర్ తో కలిసి పర్యవేక్షిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎం ఎం సి ఏఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ తో కలిసి బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించడం జరుగుతుందని బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకుంటూ బాక్స్ ట్రైన్ పనులను కాంట్రాక్టర్ త్వరత గతిన పూర్తి చేస్తున్నాడని అదే విధంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు బాక్స్ డ్రైన్ పనులను తరచూ పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేస్తున్నందుకు వారిని అభినందించారు. ఈ బాక్స్ డ్రైన్ పనులు పూర్తి అవ్వడంతో పిస్తా హౌస్ నుండి శ్రీనగర్ కాలనీ ఇరిగేషన్ నాలా వరకు వర్షపునీరూ పోవడానికి సులువుగా ఉంటుందని ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ఇకపై ఎంత భారీ వర్షం వచ్చినా ఎక్కడ కూడా వర్షం నీరు రోడ్ల పైన ఆగకుండా ఈ బాక్స్ డ్రైన్ ద్వారా ఇరిగేషన్ నాలా వరకు చేరే విధంగా ఏర్పాటు చేశామని ఇక 50 సంవత్సరాల వరకు ఎటువంటి బాక్స్ డ్రైన్ అవసరం లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికతో ఈ బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో (ఎం ఎం సి) అధికారులు, కాంట్రాక్టర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, బాలకృష్ణ గౌడ్, ముద్దం శ్రీనివాస్ యాదవ్,శ్యామ్ మొదలగువారు పాల్గొన్నారు.



ఆర్టీఐ అమలులో సూర్యాపేట జిల్లాకు అరుదైన గౌరవం రాష్ట్రంలోనే 'ఉత్తమ జిల్లా'గా ఎంపిక

- గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 9

సమాచార హక్కు చట్టం అమలులో సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. పారదర్శకమైన పాలన, వేగవంతమైన సమాచార వేదికగా నిలవడంతో సూర్యాపేటను "ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, శుక్రవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు .

పారదర్శక పాలనకు దక్కిన గుర్తింపు

ప్రజాస్వామ్యంలో పౌరులకు సమాచార హక్కు చట్టం ద్వారా వేగవంతమైన, ఖచ్చితమైన సేవలు అందిస్తూ, వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సూర్యాపేట జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపింది. జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్టీఐ దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించడం వల్లే ఈ అరుదైన గుర్తింపు సాధ్యమైందని అధికారులు తెలిపారు.

అభినందనల వెల్లువ

రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా ఎంపికై అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు హృదయపూర్వక అభినందనలు తెలిపినారు. అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, ఆర్టీవో పురుషోత్తమ రెడ్డి, డిపిఆర్ఓ వల్లోజు శ్రీనివాసరావు డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ సిహెచ్.అనిల్ కుమార్, ఇడి ఎస్ సి కార్పొరేషన్ ఉపేందర్, డిఎస్ డిఓ వెంకట్ రెడ్డి, డిఐఇఓ సులోచన రాణి, జిఎమ్ ఇండస్ట్రీస్ భారతి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, యువత చరిత్ర గురించి తప్పక తెలుసుకోవాలి..మాజీ మంత్రి హరీష్ రావు,,

సిద్దిపేట అక్టోబర్ 09 ప్రజా తీర్పు



హరీశ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు, యువత చరిత్ర తెలుసుకోవాల్సిన ఆవశ్యకతను, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని, స్వరాష్ట్రంలో సాధించిన ప్రగతితో పాటు సిద్దిపేట సమగ్ర అభివృద్ధిపై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత చరిత్ర గురించి తప్పక తెలుసుకోవాలి.. అప్పుడే గతానికి ఉన్న విలువ, పోరాటాల త్యాగాలు అర్థమవుతాయి. భారత దేశ చరిత్ర, తెలంగాణ చరిత్ర, మన ప్రాంత చరిత్రలకు దేనికదే ప్రత్యేక విశిష్టత ఉంది తెలంగాణ కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కాదు. 1956 వరకు బూర్గుల రామకృష్ణారావు గారి తొలి ముఖ్యమంత్రిత్వంలో హైదరాబాద్ రాష్ట్రంగా విలసిల్లిన ఘనమైన ప్రాంతం మనది కొన్ని షరతులు, ఒప్పందాలతో పెద్ద మనుషులు మన రాష్ట్రాన్ని ఆంధ్ర ప్రాంతంలో విలీనం చేశారు. కలిసిన మరుసటి రోజు నుంచే నిధులు, నీళ్లు, ఉద్యోగాల్లో వివక్ష మొదలైంది గైర్ ముల్కీ గో బ్యాక్ నినాదంతో ప్రారంభమైన పోరాటం 1969లో మహా ఉద్యమంగా మారింది. ఆ ఉద్యమంలో 396 మంది విద్యార్థులు పోలీసుల తూటాలకు అమరులయ్యారు. ఒక విద్యా సంవత్సరమే స్తంభించిపోయింది అసెంబ్లీ వద్ద, సిద్దిపేట రంగధాంపల్లి వద్ద, వరంగల్‌లో ఉన్న అమరవీరుల స్తూపాలకు కింద కనిపించే బుల్లెట్ గుర్తులు.. 1969 అమరవీరుల జ్ఞాపకార్థం శిల్పి ఎక్కా యాదగిరి పొందుపరిచిన చారిత్రక చిహ్నాలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఆకాంక్షను సజీవంగా ఉంచారు. చెన్నారెడ్డి, ఇంద్రారెడ్డి లాంటి నేతలు పోరాటాలు చేసినా రాష్ట్రం రాలేదు 2001లో కేసీఆర్ గారు పదవులన్నింటినీ గడ్డిపోచలా విడిచిపెట్టి ఉద్యమాన్ని ప్రారంభించి, ఆమరణ నిరాహార దీక్షతో కొట్లాడి జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు తెలంగాణ వచ్చిన తొలినాళ్లలో పల్లెలు, పట్నాల్లో కరెంట్ కోతలు, సాగునీరు లేక నెర్రలు బారిన నేలలు ఉండేవి. కానీ కేసీఆర్ పదేళ్ల పాలనలో జీఎస్‌డీపీ వృద్ధిలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచింది కరువు, వలసలు, ఆత్మహత్యల ప్రాంతంగా ఉన్న తెలంగాణ.. కేవలం 6-7 ఏళ్లలోనే పంజాబ్‌ను తలదన్ని వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్ వన్ స్థానానికి ఎదిగి దేశానికే అన్నపూర్ణగా మారింది.స్వరాష్ట్రం సిద్ధించే నాటికి కేవలం 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 2,780 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉండేవి. నేడు 33 జిల్లాలకు 33 మెడికల్ కాలేజీలు, 10,000 ఎంబీబీఎస్ సీట్లతో తలసరి జనాభా ప్రాతిపదికన దేశంలోనే అత్యధిక డాక్టర్లను తయారుచేసే రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.భగీరథతో నిరూపిస్తే దేశం హర్ ఘర్ జల్ తెచ్చింది. చెరువుల పునరుద్ధరణ కోసం చేపట్టిన మిషన్ కాకతీయను, రైతులకు పెట్టుబడి సాయంగా ఇచ్చిన రైతుబంధు ను నేడు దేశమంతా ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తోంది.అన్ని అన్నారు ఈ కార్యక్రమం లో నందిని సిద్ధారెడ్డి ప్రిన్సిపాల్ బి ఆర్ ఎస్ నాయకులు పాలుగోన్నారు..



రెడ్డి సంక్షేమ సంఘం నాయకురాలు కంకణాల సరోజన ఆధ్వర్యంలో

- కందుగులలో.. ముగిసిన బొడ్డెమ్మ సంబరాలు
- ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనోత్సవం
- తొమ్మిది రోజులు అలరించిన బొడ్డెమ్మ సంబరాలు

హుజురాబాద్, అక్టోబర్ 9 ప్రజా తీర్పు ప్రతినిధి

మండలంలోని కందుగుల గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకురాలు కంకణాల సరోజన ఆధ్వర్యంలో బొడ్డెమ్మ నిమజ్జనోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. బతుకమ్మ పండుగకు ముందు బొడ్డెమ్మ పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీగా సాంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. అయితే బతుకమ్మను అన్ని గ్రామాల్లో వాడవాడలా నిర్వహించుకుంటుండగా బొడ్డెమ్మను మాత్రం కొన్నిచోట్ల మాత్రమే నిర్వహిస్తున్నారు. ఈ పండుగకు విశేష ప్రాధాన్యం ఉంది. భాద్రపద పంచమి రోజు ప్రారంభం అయ్యే బొడ్డెమ్మ పండుగ బతుకమ్మ పండుగ ముందు రోజు ముగుస్తుంది. పుట్ట మన్నుతో బొడ్డెమ్మను తయారుచేసి తొమ్మిది రోజులు పూజిస్తారు. సాయంత్రం పూట బొడ్డెమ్మ ఆడతారు. పాటలను పాడుతారు. ముఖ్యంగా వివాహం కాని యువతులు వివాహం జరగాలని, మంచి భర్త రావాలని భక్తి శ్రద్ధలతో దీన్ని నిర్వహిస్తారు. అలాగే మహిళలు దీర్ఘ సుమంగళిగా ఉండాలని బొడ్డెమ్మని కోరుకుంటారు. ఈ పండుగకు ప్రకృతితోనూ అనుబంధం ఉంది రంగురంగుల పూలతో అమ్మవారిని పూజిస్తారు. కందుగులలో నిర్వహించిన బొడ్డెమ్మ అందరిని ఆకట్టుకుంది. బొడ్డెమ్మ 9 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, రెడ్డి సంక్షేమ సంఘం నాయకురాలు కంకణాల సరోజన, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలకు కృతజ్ఞతలు

కందుగుల గ్రామంలో ఎక్కడ లేని విధంగా భక్తిశ్రద్ధలతో బొడ్డెమ్మ పండుగను నిర్వహించుకున్నామని రెడ్డి సంఘం నాయకురాలు కంకణాల సరోజన తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టే విధంగా నేటి తరానికి తెలవాలని ఉద్దేశంతో పండుగాను గొప్పగా నిర్వహించామని అన్నారు. మహిళలు యువతులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని బొడ్డెమ్మ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 9

సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీ కె. నరసింహ ఐపీఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను, కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. సిబ్బంది విధుల నిర్వహణ తీరును పర్యవేక్షించి, విధుల పట్ల వారి అంకితభావాన్ని, సమస్యలను తెలుసుకున్నారు. పోలీస్ విధులపై సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని ఆదేశించారు. బ్లూ కోట్స్, పెట్రో కార్, డయల్ 112 విధుల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.... పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్, డయల్ 100 సిబ్బంది నిర్వహించే విధులు అత్యంత కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. విధులు నిర్వహించే ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులు, గంజాయి కేసులతో సంబంధం ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి.. బాధితులకు సత్వర న్యాయం అందించాలి పోలీస్ స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలను, వాటి దర్యాప్తు పురోగతిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కేసులకు సంబంధించిన దస్త్రాలను, నేర అభియోగ పత్రాలను నిర్ణీత గడువులోగా న్యాయస్థానాలకు సమర్పించాలని సూచించారు. కోర్టులతో సమన్వయం పాటిస్తూ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని, ఎలాంటి కేసులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకూడదని స్పష్టం చేశారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి:.. పోలీస్ శాఖలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. విధుల నిర్వహణలో నిరంతరం నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ, క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికలపై నిఘా, ప్రజల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు.

దసరా, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు..

రాబోయే దసరా పండుగ, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యాపేట పట్టణంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు, ఉత్సవాలను జరుపుకునేలా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు దుర్గామాత మండపాల ఏర్పాటు వివరాలను ముందుగానే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మండపాల వివరాలు పోలీసులకు అందించినట్లయితే, ఆయా ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తూ అవసరమైన భద్రతా చర్యలు చేపడతారని తెలిపారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీలో సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020